http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

గురువారం 5 ఫిబ్రవరి 2026

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 8 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad


విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

# పట్టు కోసం పోరు




- అసెంబ్లీ ఎన్నికలను తలపించే విధంగా అభ్యర్థుల ప్రచారం
- జీహెచ్ఎంసీ శివారు మున్సిపల్ ఎన్నికలపై పార్టీల దృష్టి
- గెలుపే లక్ష్యంగా నేతల వ్యూహ ప్రతివ్యూహాలు
- మూడు జిల్లాల పరిధిలో మొత్తం 11 మున్సిపాలిటీలు ఎన్నికలు




## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన ఎత్తివేత

- ఇప్పటికే మణిపూర్ సీఎంగా యుమ్నం ఖేంచంద్‌ను బీజేపీ ప్రకటించిన సంగతి తెలిసిందే
- దాదాపు ఏడాది తర్వాత రాష్ట్రపతి పాలనను ఉపసంహరించుకుంది
- ఈశాన్య రాష్ట్రంలో రాజ్యాంగ ప్రక్రియను అధికారికంగా పునరుద్ధరించాలని హోం మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ

## కాంగ్రెస్ కార్యకర్తలు
# ధైర్యంగా ఉండండి



- అందరికీ సంక్షేమ పథకాలు
- కొత్త బడ్జెట్‌లో లక్షలాది ఇళ్లు పేదలకు ఇస్తాం
- మిర్యాలగూడ ప్రజాపాలన-ప్రజా విజయోత్సవ సభలో పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- హాజరైన మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్

హైదరాబాద్

గత ప్రభుత్వంలో భార్యాభర్తలు ఫోన్‌లో మాట్లాడుకుంటే ట్యాప్ చేసి విన్నారని, అలా చేయడం దుర్మార్గమని, చివరికి జడ్జిలు, ప్రతిపక్ష నేతలు, సినీతారలను కూడా వదల్లేదని సీఎం రేవంత్ రెడ్డి ఆక్షేపించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్‌కు సిట్ నోటీసులిస్తే జాతిపితకు నోటీసు ఇస్తారా? అని ఎదురు దాడికి దిగుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ మీ జాతికి పిత కావచ్చన్న ఆయన మీ జాతితో ప్రజలకు ఏం పని? అని విమర్శించారు. హరీశ్‌రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు, కృష్ణారావు వంటి నేతలు మీ జాతి కావచ్చని నిప్పులు చెరిగారు. - మిగతా3లో




## క్యాన్సర్ మరణశాసనం కాదు
# శరీరం చెప్పే మాట వినాలి

- కిమ్స్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవం
- వయసుతో సంబంధం లేకుండా క్యాన్సర్ వ్యాధులు
- ముందస్తు గుర్తింపుతోనే నివారణ సాధ్యం
- కిమ్స్ ఆసుపత్రి కార్యక్రమంలో పాల్గొన్న చిరంజీవి

హైదరాబాద్

"క్యాన్సర్ వ్యాధి అనేది దేవుడు ఇచ్చిన శాపం కాదు. అది మన జీవన విధానంలో మనతోనే మొదలువుతుందన్నారు" పద్మవిభూషన్, మెగాస్టార్ చిరంజీవి. బుధవారం కిమ్స్ హాస్పిటల్స్ సికింద్రాబాద్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవాన్ని నిర్వహించారు. - మిగతా3లో




## ప్రధాని మోదీకి జనరల్ నరవణే రాసిన పుస్తకం అందజేస్తా

- ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్ర విమర్శలు గుప్పించిన రాహుల్ గాంధీ
- డోక్లాం వివాదం సమయంలో మోదీ తన బాధ్యతను సరిగ్గా నిర్వర్తించలేదని ఆరోపణలు
- ఆ పుస్తకంలోని విషయాలు లద్దాఖ్ సంక్షోభ సమయంలో ప్రభుత్వ ప్రతిస్పందన గురించి నిజాలను వెల్లడిస్తాయి
- "ఈ బుక్ అసలు లేదని, స్పీకర్, కేంద్ర ప్రభుత్వం, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ చెప్పారు.

## భారత్-అమెరికా ట్రేడ్ డీల్‌తో వ్యవసాయ, పాడి రంగాలకు పూర్తి రక్షణ

- ఇండియా-యూఎస్ డీల్‌లో సుంకాలు 50 శాతం నుంచి 18 శాతానికి తగ్గుతాయ్
- మేక్ ఇన్ ఇండియా, డిజైన్ ఇన్ ఇండియాలను ప్రమోట్ చేయడానికి వీలు కల్పిస్తుంది కూడా



## బీజేపీ అభ్యర్థులను
# గెలిపించాలి

- సనాతన ధర్మం మీద జరుగుతున్న దాడులను సహించం
- బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్
- బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ తెలంగాణ పర్యటన
- మహబూబ్‌నగర్‌లో బీజేపీ విజయ సంకల్ప సమ్మేళానికి హాజరు
- హిందువుల మనోభావాలు దెబ్బతీస్తూ ఆలయ భూములు ఆక్రమిస్తున్నారని ఆగ్రహం



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో సనాతన ధర్మం మీద జరుగుతున్న దాడులను సహించమని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ హెచ్చరించారు. హిందూ దేవాలయాలపై దాడులు జరుగుతున్నా కాంగ్రెస్ సర్కారు నోరు మెదపట్లేదని, హిందువుల మనోభావాలు దెబ్బతీస్తూ ఆలయ భూములు ఆక్రమిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడైన తర్వాత మొదటి సారి తెలంగాణలో పర్యటించారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మహబూబ్ నగర్‌లో నిర్వహించిన బీజేపీ విజయ సంకల్ప సమ్మేళానికి హాజరయ్యారు. తెలంగాణ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నానని, తెలంగాణ ఉద్యమంలో పోరాడిన వీరులకు నమస్కరిస్తున్నానని తెలిపారు. కొన్ని వర్గాలను సంతృప్తపరచడానికి కాంగ్రెస్ నేతలు ప్రయత్నం చేస్తున్నారని, ముస్లిం ఓటు బ్యాంకు కోసం కాంగ్రెస్ నేతలు ఆరాటపడుతున్నారని ఎద్దేవా చేశారు. - మిగతా3లో

# బంగాల్‌ను టార్గెట్ చేస్తున్నారు

- ప్రజాస్వామ్యాన్ని కాపాడండి
- సుప్రీంకోర్టులో మమతా బెనర్జీ
- ఓటర్ల జాబితా సవరణపై సర్వోన్నత న్యాయస్థానంలో హైడ్రామా
- ధర్మాసనం ముందు స్వయంగా వాదించిన ముఖ్యమంత్రి



# బంగాల్‌ను టార్గెట్ చేస్తున్నారు



"ప్రజాస్వామ్యాన్ని కాపాడండి, మా రాష్ట్ర ప్రజలను ఎస్ఐఆర్ పేరుతో అణిచివేయడమే లక్ష్యంగా పని చేస్తున్నారు" అని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆవేదన వ్యక్తం చేశారు. బంగాల్‌ను ఉద్దేశపూర్వకంగా టార్గెట్ చేశారని, ఎస్ఐఆర్ ప్రక్రియ కేవలం తమ రాష్ట్రంలో అసలైన ఓటర్లను తొలగించడానికే ఉపయోగపడుతోందని ఆరోపించారు. బంగాల్‌లో కొనసాగుతున్న ఓటర్ల జాబితా 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' ప్రక్రియపై ఆమె సుప్రీంకోర్టు వేదికగా వాదనలు వినిపించారు. బుధవారం జరిగిన విచారణలో ఆమె స్వయంగా ధర్మాసనం ముందుకు వచ్చి మాట్లాడారు. ఆమె విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు, కేంద్ర ఎన్నికల సంఘానికి, బంగాల్ ప్రధాన ఎన్నికల అధికారికి నోటీసులు జారీ చేసింది. ఫిబ్రవరి 9వ తేదీలోగా సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. ఒక సిట్టింగ్ ముఖ్యమంత్రి ఇలా నేరుగా కోర్టులో వాదనలు వినిపించడం అత్యంత అరుదైన విషయం.

బంగాల్‌నే టార్గెట్ చేశారు!

"బంగాల్‌ను ఉద్దేశపూర్వకంగా టార్గెట్ చేశారు. అసోం రాష్ట్రంలో ఎస్ఐఆర్ కోసం ఏ నిబంధనలు పాటించారు? అక్కడ పాటించిన ప్రమాణాలను ఇక్కడెందుకు పాటించడం లేదు? మాకు ఎక్కడా న్యాయం జరగడం లేదు. ఇప్పటికే ఎన్నికల సంఘానికి నేను ఆరు లేఖలు రాశాను. అయినా స్పందన లేదు" అని ఆమె ధర్మాసనానికి వివరించారు. విచారణ ముగిసే సమయంలో, తన వాదనలు వినిపించే అవకాశం ఇచ్చినందుకు ధర్మాసనానికి కృతజ్ఞతలు తెలిపారు.

**1.36 కోట్ల మందికి నోటీసులు**

మమత తరఫున సీనియర్ న్యాయవాది శ్యామ్ దివాన్ కోర్టుకు గణాంకాలను సమర్పించారు. "రాష్ట్రంలో 'లాజికల్ డిస్క్రిపెన్సీ' లేదా సాంకేతిక లోపాల పేరుతో ఏకంగా 1.36 కోట్ల మంది ఓటర్లకు నోటీసులు ఇచ్చారు. తల్లిదండ్రుల పేర్లలో చిన్న చిన్న తేడాలు ఉన్నాయని, వయసు వ్యత్యాసం తక్కువగా ఉందనే సాకుతో ఓట్లు తొలగిస్తున్నారు. ఫిబ్రవరి 14తో ఈ ప్రక్రియ ముగుస్తుంది. తప్పులు సరిదిద్దుకోవడానికి ప్రజలకు సమయం లేదు. ఇది కోట్లాది మంది ఓటు హక్కును హరించే ప్రమాదం ఉంది" అని దివాన్ వాదించారు.

**సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు**

ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ విపుల్ ఎం పంచోలిలతో కూడిన ధర్మాసనం ఈ అంశంపై స్పందించింది. "ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుంది. అర్హులైన, నిజమైన ఓటర్ల పేర్లు జాబితాలో కచ్చితంగా ఉండాలి. ఏ ఒక్క అమాయక పౌరుడి పేరు జాబితా నుంచి తొలగించకూడదు. బంగాలీ మాండలికం వల్ల ఓటర్ల స్పెల్లింగ్‌లో తేడాలు రావడం సహజం. దాన్ని సాకుగా చూపి ఓట్లు తొలగించకూడదు" అని సీజేఐ వ్యాఖ్యానించారు. ఈసీ తీరుపై మమత మరిన్ని ఆరోపణలు చేశారు. "బతికున్న మనుషులను ఈసీ అధికారులు చనిపోయినట్లుగా రికార్డుల్లో చూపిస్తున్నారు. ఓటర్ల జాబితా సవరణ కోసం ఆధార్ కార్డును అనుమతించడం లేదు. ఇతర పత్రాలు అడుగుతూ ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు" అని ఆమె ధర్మాసనానికి తెలిపారు.

**ఈసీ ఎదురుదాడి**

ఎన్నికల సంఘం తరఫున సీనియర్ న్యాయవాది రాకేశ్ ద్వివేది వాదనలు వినిపిస్తూ, "ఎస్ఐఆర్ పర్యవేక్షణ కోసం మమతా బెనర్జీ ప్రభుత్వం తగినంత మంది అధికారులను ఇవ్వడం లేదు. ఎస్‌డీఎం స్థాయి అధికారులను కేవలం 80 మందినే ఇచ్చారు. ఎక్కువగా అంగన్‌వాడీ కార్యకర్తలను, కింది స్థాయి సిబ్బందిని కేటాయించారు" అన్నారు. దీనిని మమత ఖండించారు. ఈసీ అడిగినవన్నీ సమకూర్చామని బదులిచ్చారు. గతంలోనూ మమత బెనర్జీ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు రాసిన లేఖలో తీవ్ర హెచ్చరికలు చేశారు. ఇప్పుడు జరుగుతున్న ప్రక్రియ ప్రణాళికా రహితంగా ఉందని, దీనివల్ల భారీగా ఓట్లు గల్లంతయ్యే ప్రమాదం ఉందని, ఇది ప్రజాస్వామ్య పునాదులను దెబ్బతీస్తుందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.

## ప్రధాని మోదీకి జనరల్ నరవణే
# రాసిన పుస్తకం అందజేస్తా

మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ నరవణే రాసిన పుస్తకం వివాదం చెలరేగిన వేళ ప్రధాని నరేంద్ర మోదీకి స్వయంగా ఆ బుక్‌ను అందజేస్తానని వెల్లడించారు కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ. 2020లో భారత్-చైనా సరిహద్దు వివాదం సమయంలో ప్రధాని మోదీ తన బాధ్యతను సరిగ్గా నిర్వర్తించలేదని మండిపడ్డారు. డోక్లాం ప్రతిష్టంభన బాధ్యతను అప్పటి ఆర్మీ చీఫ్ జనరల్ ఎంఎం నరవణెపైకి నెట్టేశారని విమర్శించారు. పార్లమెంట్ వెలుపల మీడియాతో రాహుల్ మీడియాతో మాట్లాడారు. ఈ క్రమంలో మోదీ సర్కార్‌పై విమర్శలు గుప్పించారు. ఆ సమయంలో రాహుల్ ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ ఎంఎం నరవణె రాసిన బుక్‌ను చేతిలో పట్టుకున్నారు. చైనా దురాక్రమణపై భారత సైన్యం మాజీ అధిపతి ఎంఎం నరవణె రాసిన బుక్‌ను ప్రధాని మోదీకి అందజేయడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పారు. ఆ పుస్తకంలోని విషయాలు లద్దాఖ్ సంక్షోభ సమయంలో ప్రభుత్వ ప్రతిస్పందన గురించి నిజాలను వెల్లడిస్తాయన్నారు. "ఈ బుక్ అసలు లేదని, స్పీకర్, కేంద్ర ప్రభుత్వం, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ చెప్పారు. దేశంలోని ప్రతి యువకుడు ఈ పుస్తకం ఉందని గమనించాలి. లద్దాఖ్‌లో ఏం జరిగిందో నరవణె పూర్తి వివరాలను ఈ బుక్‌లో రాశారు. ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ ఎంఎం నరవణే రాసిన బుక్ భారత్‌లో ప్రచురించడానికి ప్రభుత్వం అనుమతించడం లేదు. ఈ బుక్ విదేశాల్లో ప్రచురితమైంది." అని రాహుల్ స్పష్టం చేశారు.

"ప్రధాని మోదీ బుధవారం లోక్‌సభకు వస్తారని నేను అనుకోవడం లేదు. ఎందుకంటే మోదీకి సభకు వస్తే నేను నేరుగా వెళ్లి ఆయనకు నరవణె రాసిన పుస్తకాన్ని ఇస్తాను. తద్వారా ఆ పుస్తకాన్ని చదివి మోదీ నిజాలను తెలుసుకుంటారు. ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ నరవణె రాసిన బుక్ లద్ధాఖ్‌లో జరిగిన ఘటనలను వివరిస్తుంది. దీనిని




ముఖ్యంగా దేశంలోని యువత చదవాలి. కైలాష్ రిడ్జ ప్రాంతంలో చైనా దళాలు, వారి ట్యాంకుల మోహరింపు గురించి ఈ బుక్‌లో నరవణె హైలెట్ చేశారు. "

చైనా ట్యాంకులు కైలాష్ రిడ్జ్ వద్దకు చేరుకున్నప్పుడు అప్పటి ఆర్మీ చీఫ్ జనరల్ నరవణె వెంటనే రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను సంప్రదించారని రాహుల్ తెలిపారు. అప్పుడు నరవణెకు రాజ్‌నాథ్ సరైన సమాధానం ఇవ్వలేదని ఆరోపించారు. ఆ తర్వాత నరవణె విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌ను సంప్రదించారని, అప్పుడూ స్పష్టమైన స్పందన రాలేదన్నారు. ఆ తర్వాత రాజ్‌నాథ్ టాప్ (ప్రధాని మోదీని ఉద్దేశించి)ను అడుగుతానని చెప్పారని ఆరోపించారు. చైనా బలగాలు భారత భూభాగంలోకి ప్రవేశించినప్పటికీ, స్పష్టమైన అనుమతి లేని పక్షంలో భారత బలగాలు కాల్పులు జరపకూడదనేది ఆ సమయంలో టాప్ నుంచి అందిన స్టాండింగ్ ఆర్డర్ అని రాహుల్ ఆరోపించారు. "చైనా బలగాలు భారత భూభాగంలోకి వచ్చినా, తమ అనుమతి లేకుండా వారిపై కాల్పులు జరపకూడదని 'టాప్' స్టాండింగ్ ఆర్డర్. అయితే అప్పటి సైన్యాధిపతి నరవణె భారత భూభాగంలోకి వచ్చిన చైనా ట్యాంకులపై కాల్పులు జరపాలనుకున్నారు. అయితే మోదీ మీకు ఏది సరైనదని అనిపిస్తే అది చేయండన్నట్లు సందేశం ఇచ్చారు. అందుకే ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ నరవణె తన పుస్తకంలో తాను ఒంటరినయ్యాని రాసుకొచ్చారు. అంటే మోదీ తన బాధ్యతలను సరిగ్గా నిర్వర్తించలేదని అర్థం. ప్రధాని మోదీ ఈ సమస్యలను పార్లమెంట్‌లో ప్రస్తావించాలి. లద్ధాఖ్ ప్రతిష్టంభన సమయంలో తన పాత్రను దేశ ప్రజలకు వివరించాలి. దేశానికి జాతీయ భద్రత విషయంలో పారదర్శకత, జవాబుదారీతనం అవసరం." అని రాహుల్ పేర్కొన్నారు.

**రాహుల్ వర్సెస్ కేంద్ర మంత్రి**

మరోవైపు, పార్లమెంట్ వెలుపల రాహుల్ గాంధీ, కేంద్ర రైల్వే సహాయ మంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టు మధ్య మాటల యుద్ధం నడిచింది. పార్లమెంట్‌లోని మకర్ ద్వార్ వద్ద నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ ఎంపీల పక్క నుంచి వెళ్తున్న రవ్‌నీత్ సింగ్ బిట్టును రాహుల్ గాంధీ 'ద్రోహి' అని సంబోధించారు. 2024లో రవ్‌నీత్ బిట్టు కాంగ్రెస్‌ను వీడి బీజేపీలో చేరడంతో రాహుల్ ఆయన్ను ద్రోహిగా అభివర్ణించారు. 'ఇదిగో ఒక ద్రోహి పక్కన నడుస్తున్నాడు. ఆయన ముఖం చూడండి.' అని రాహుల్ వ్యాఖ్యానించారు. అలాగే బిట్టుతో కరచాలనం చేయడానికి ముందుకొచ్చారు. 'మీరు చింతించకండి. కాంగ్రెస్‌లోకి తిరిగివస్తారు' అని బిట్టుతో రాహుల్ అన్నారు. అయితే రాహుల్ కరచాలనం చేయడానికి ముందుకు రాగా కేంద్ర మంత్రి రవ్‌నీత్ నిరాకరించారు. ఈ క్రమంలో రాహుల్‌పై విరుచుకుపడ్డారు. దేశానికి శత్రువుగా రాహుల్‌ను అభివర్ణించారు. నిరసనలు తెలుపుతున్న ఎంపీలు యుద్ధంలో గెలిచినట్లుగా కూర్చున్నారని ఎద్దేవా చేశారు.

# వాణిజ్య ఒప్పందం జరిగి 36 గంటలు దాటింది

పార్లమెంట్ సమావేశాల వేళ భారత్-అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందం అంశం రాజకీయ దుమారం రేపుతోంది. రెండు సభలను కుదిపేస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ విజ్ఞప్తి మేరకు ఈ ఒప్పందం తక్షణమే అమల్లోకి వస్తుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించి 36 గంటలు దాటినా, ఇప్పటి వరకు డీల్‌పై పూర్తి వివరాలతో కూడిన సంయుక్త ప్రకటన వెలువడలేదని పేర్కొంది. వాణిజ్య ఒప్పందం గురించి స్పష్టత ఇవ్వాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. ఈ ట్రేడ్ డీల్‌పై కాంగ్రెస్ పలు ప్రశ్నలను సంధించింది."భారత ప్రధాని మోదీ అభ్యర్థన మేరకు ఇండియా- యూఎస్ వాణిజ్య ఒప్పందం కుదిరిందని, ఇది తక్షణమే అమల్లోకి వస్తోందని ట్రంప్ ప్రకటించి 36 గంటలు అవుతోంది. అమెరికా ఎగుమతి చేసే వ్యవసాయ ఉత్పత్తులపై టారిఫ్‌లను భారత్ తగ్గించిందని తెలుస్తోంది. అయితే ఈ డీల్‌పై ఇంకా ఎటువంటి స్పష్టత లేదు. కనీసం ఉమ్మడి ప్రకటన కూడా లేదు. "అని కాంగ్రెస్ ఎంపీ జైరాం రమేశ్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. మరోవైపు, భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై కాంగ్రెస్ సీనియర్ నేత మనీశ్ తివారీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ డీల్‌పై కేంద్రానికి పలు ప్రశ్నలను సంధించారు. ఈ ఒప్పందం గురించి వాషింగ్టన్ పేర్కొన్న అంకెలు సరిపోలడం లేదని, ఈ డీల్ పరిధి, పర్యవసానాలపై కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన వివరణ ఇవ్వాలని కోరారు. ఈ మేరకు మనీశ్ తివారీ ఎక్స్‌లో పోస్టు చేశారు.

"ఇండో-అమెరికా వాణిజ్య ఒప్పందం గురించి ట్రంప్, వైట్‌హౌస్ చేసిన సోషల్ మీడియా పోస్ట్‌లోని లెక్కలు అస్సలు సరిపోలడం లేదు. 500 బిలియన్ డాలర్ల వాణిజ్యం జరిగిందని వైట్ హౌస్, ట్రంప్ పోస్ట్ చేశారు. ఆ అంకె ఎక్కడి నుంచి వచ్చింది? 2024లో అమెరికాకు భారత్ చేసిన ఎగుమతులు 79.44 బిలియన్ డాలర్లు. అమెరికా నుంచి భారత్‌కు దిగుమతులు 38.99 బిలియన్ డాలర్లు. ప్రస్తుత ఎగుమతి-దిగుమతి డేటా ఇటువంటి అంచనాలకు అనుగుణంగా లేదు. యూఎస్ నుంచి ఎక్కువ దిగుమతులను చేసుకోవడానికి భారత ప్రభుత్వం కట్టుబడి ఉందా? లేదా? అనే దానిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి. సుమారు 39 బిలియన్ డాలర్ల నుంచి దిగుమతులు 500 బిలియన్ డాలర్లకు చేరడం అనేది చాలా పెద్ద ప్రయాణం. 2025 ఏప్రిల్-డిసెంబర్ మధ్య భారత్ మొత్తం దిగుమతులు 730.84 బిలియన్ డాలర్లు. అంటే మన దిగుమతులలో ముప్పావు వంతును (75 శాతం) ఒకే దేశం (అమెరికా) నుంచి తెచ్చుకోవడానికి భారత్ సిద్ధంగా ఉందా? ఈ విషయంపై ప్రభుత్వం సమాధానం చెప్పాలి" అని మనీశ్ తివారీ పేర్కొన్నారు. భారత్- అమెరికా మధ్య కుదిరిన ఒప్పందంపై కాంగ్రెస్ సహా విపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ డీల్ వల్ల దేశంలోని రైతులు, పాడి, దేశీయ పరిశ్రమలపై పడే ప్రభావం గురించి ప్రశ్నించాయి. దేశంలోని రైతులు, పాడి పరిశ్రమకు అండగా ఉండాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరాయి. భారత ఎగుమతులపై 25 శాతం నుంచి 18 శాతానికి సుంకాలు తగ్గింపుపై స్పష్టతను ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాయి. అమెరికాకు చెందిన కొన్ని వస్తువులపై భారత్ సుంకాలు సున్నాకి తగ్గించిందని ట్రంప్ చేసిన ప్రకటనపైనా కాంగ్రెస్ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ క్రమంలో తాజాగా భారత్-అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందం వివరాలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేసింది.

**ఆ రంగాలకు ప్రయోజనం : పీయూశ్**

ఈ ట్రేడ్ డీల్ గురించి మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూశ్ గోయల్ కీలక విషయాలు పంచుకున్నారు. వ్యవసాయం, పాడి పరిశ్రమ రంగాల ప్రయోజనాలకు ఎలాంటి రాజీ లేకుండా అమెరికాతో భారత్ అత్యుత్తమ వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకుందని స్పష్టం చేశారు. ప్రస్తుతం వాణిజ్య ఒప్పందం తుది దశలో ఉందని, డీల్ పూర్తి స్వరూపంపై త్వరలోనే భారత్-అమెరికా సంయుక్త ప్రకటన చేస్తాయని తెలిపారు.

## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన ఎత్తివేత

**ఢిల్లీ:** ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన ఎత్తివేస్తూ.. కేంద్ర హోంశాఖ గెజిట్ విడుదల చేసింది. ఇప్పటికే మణిపూర్ సీఎంగా యుమ్నం ఖేంచంద్‌ను బీజేపీ ప్రకటించిన సంగతి తెలిసిందే. దాదాపు ఏడాది తర్వాత రాష్ట్రపతి పాలనను ఉపసంహరించుకుంది. ఈశాన్య రాష్ట్రంలో రాజ్యాంగ ప్రక్రియను అధికారికంగా పునరుద్ధరించాలని హోం మంత్రిత్వ శాఖ ఇవాళ నోటిఫికేషన్ జారీ చేసింది. మణిపూర్‌లో మెయితీ-కుకీ తెగల మధ్య ఘర్షణలు.. హింసాత్మక పరిస్థితులు ఏడాదిన్నరపాటు కొనసాగాయి. ఈ అల్లర్లలో 260 మందికి పైగా మృతి చెందగా, 60,000 మంది నిరాశ్రయులయ్యారు. ఈ మధ్యలో సీఎం రాజీనామా చేయాలనే డిమాండ్ తెర మీదకు వచ్చినా.. అలాంటిదేం జరగలేదు. చివరకు.. 2025 ఫిబ్రవరి 13న బీరెన్ సింగ్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. అప్పటి నుంచి రాష్ట్రపతి పాలన కొనసాగుతుండగా.. తాజాగా మణిపూర్‌కు కొత్త సీఎంగా బీజేపీ నేత, రాష్ట్ర ఖేమ్‌చంద్ సింగ్‌ను నియమిస్తూ పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. మణిపూర్‌లో గత ఏడాది నుంచి ముఖ్యమంత్రి పదవి ఖాళీగా ఉంది. మాజీ సీఎం ఎన్. బీరెన్ సింగ్ రాజీనామా చేసిన తర్వాత రాష్ట్రంలో రాజకీయ అస్థిరత నెలకొంది. ఈ పరిస్థితిని అధిగమించేందుకు బీజేపీ హైకమాండ్ కొత్త నాయకత్వాన్ని ఎంపిక చేయాలని నిర్ణయించింది. ఈమేరకు బీజేపీ సీనియర్ నేత, మాజీ అసెంబ్లీ స్పీకర్ ఖేమ్‌చంద్ సింగ్‌ను ముఖ్యమంత్రిగా ఎంపిక చేసింది. అనుభవం, విశ్వసనీయత ఉండటంతో పాటు, ప్రజలతో అనుబంధం కూడా బలంగా ఉండడంతో సీఎం బాధ్యతల్ని ఖేమ్‌చంద్ సింగ్‌కు అప్పగించేందుకు పార్టీ అధిష్టానం మొగ్గు చూపింది.

## భారత్-అమెరికా ట్రేడ్ డీల్‌తో
## వ్యవసాయ, పాడి రంగాలకు పూర్తి రక్షణ



భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం వల్ల వ్యవసాయం, పాడి వంటి రంగాలకు పూర్తి రక్షణ లభిస్తుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖా మంత్రి పీయూశ్ గోయెల్ బుధవారం లోక్‌సభకు తెలిపారు. ముఖ్యంగా ఈ ట్రేడ్ డీల్ వల్ల భారత వస్తువులపై అమెరికా సుంకాలు గతంలో ఉన్న 50 శాతం నుంచి ఏకంగా 18 శాతానికి తగ్గుతాయని చెప్పారు. ఇతర పోటీ దేశాలతో పోలిస్తే భారత్‌పై యూఎస్ విధించిన సుంకాలు తక్కువగానే ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.భారత్, అమెరికా ఆర్థిక వ్యవస్థలు ఒకదానికొకటి పూరకంగా (కాంప్లిమెంటరీ ఎకనామీస్) ఉన్నాయని పీయూశ్ గోయెల్ అన్నారు. 'భారత్ వికసిత్ భారత్ మార్గంలో ముందుకు సాగుతున్న తరుణంలో ఇంధనం, విమానయానం, డేటా సెంటర్లు, అణు ఇంధనం వంటి రంగాల్లో సామర్థ్యాన్ని పెంచుకోవడం చాలా ముఖ్యం. అయితే ఈ రంగాల్లో అమెరికా అగ్రగామిగా ఉంది. కాబట్టి ఈ రంగాల్లో వాణిజ్య అవకాశాలపై మనం దృష్టి పెట్టాలి. వాస్తవానికి దీని వల్ల మన కొనుగోళ్లు పెరుగుతాయి. అదే సమయంలో మన ఎగుమతులు కూడా విస్తరిస్తాయి' అని పీయూశ్ గోయెల్ అన్నారు. ప్రస్తుతం ఇరుదేశాలు ట్రేడ్ డీల్‌లోని సంకేతిక ప్రక్రియలను పూర్తి చేసే పనిలో ఉన్నాయని, త్వరలోనే ఈ ఒప్పందాన్ని అధికారికంగా ప్రకటిస్తామని వెల్లడించారు.

"గత ఏడాది కాలంగా ఇరుపక్షాల మధ్య వివిధ స్థాయిల్లో లోతైన చర్చలు జరిగాయి. ఇరుదేశాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొన్నాం. ముఖ్యంగా వ్యవసాయం, పాడి పరిశ్రమల ప్రయోజనాలను విజయవంతంగా కాపాడగలిగాం. 2026 ఫిబ్రవరి 2న ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పలు ద్వైపాక్షిక, అంతర్జాతీయ ప్రాముఖ్యత కలిగిన అంశాలపై టెలిఫోన్ ద్వారా చర్చలు జరిపారు. దీని తర్వాత ట్రంప్ భారత ఉత్పత్తులపై సుంకాలను 18 శాతానికి తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. వాస్తవానికి మన దేశంపై విధించిన సుంకాలు, ఇతర అనేక పోటీ దేశాలపై యూఎస్ విధిస్తున్న సుంకాల కంటే చాలా తక్కువ అని నేను నొక్కి చెబుతున్నాను. ఈ ఒప్పందం ద్వారా సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు (ఎంఎస్ఎంఈ), పారిశ్రామిక వేత్తలకు, నైపుణ్యం కలిగిన కార్మికులకు కొత్త అవకాశాలు లభిస్తాయి. అంతేకాదు ఇది అత్యాధునిక సాంకేతికతను అందుబాటులోకి తెస్తుంది. తద్వారా మేక్ ఇన్ ఇండియా, డిజైన్ ఇన్ ఇండియా, ఇన్నోవేటివ్ ఇన్ ఇండియా ఫర్ ది వరల్డ్ అనే మన లక్ష్యాలు సాకారం చేయడంలో ఈ డీల్ చాలా తోల్పడుతుంది. భారతదేశాన్ని ఇది ఆత్మనిర్భర్‌గా (స్వయం సమృద్ధిగా) మారుస్తుంది."

**ఇంధన భద్రతే మా ప్రథమ ప్రాధాన్యత**

భారతీయులకు ఇంధన భద్రత కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యత అని గోయెల్ స్పష్టం చేశారు. మారుతున్న భౌగోళిక రాజకీయ పరిస్థితులు, మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ఇంధన వనరులను వైవిధ్యపరచడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. భారత విమానయాన, అణు రంగాలకు సంబంధించిన గూడ్స్ అవసరం భారత్‌కు ఉందని, ఈ విభాగాల్లో అమెరికా మనకు కీలక భాగస్వామి అని ఆయన అన్నారు. ఈ వాణిజ్య ఒప్పందం భారత జాతీయ ప్రయోజనాలకు అనుగుణంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ చారిత్రక, నిర్మాణాత్మక ఒప్పంద భారత్-అమెరికా సంబంధాలను మరింత బలోపేతం చేయడంలో మరో ముందడుగు అని పీయూశ్ గోయెల్ అభిప్రాయపడ్డారు. వికసిత్ భారత్ 2047 దిశగా ఇది మన ప్రయాణాన్ని మరింత వేగవంతం చేస్తుందని అన్నారు. ప్రపంచంలోని రెండు అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాల మధ్య ఉన్న దృఢమైన సంబంధాన్ని ఇది ప్రతిబింబిస్తోందన్నారు. ప్రస్తుతం ఇరుదేశాలు ఉమ్మడి శ్రేయస్సు కోసం కలిసి పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.

## ముంబై-పూనే ఎక్స్‌ప్రెస్ వేపై 12 కి.మీ ట్రాపిక్
## జామ్.. 18 గంటలుగా నిలిచిన ట్రాఫిక్

ముంబై-పూనే ఎక్స్‌ప్రెస్ వేపై భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. మంగళవారం సాయంత్రం నుంచి వాహనాలు రోడ్డుపైనే నిలిచిపోయాయి. దాదాపు 12 కిలోమీటర్ల మేర వాహనాలు ఆగిపోయాయి. మొత్తం 18 గంటలుగా తమ వెహికల్స్ ఆగిపోయినట్లు వాహనదారులు చెబుతున్నారు. ముంబై-పూనే ఎక్స్‌ప్రెస్ వేపై, రాయ్‌ఘడ్ జిల్లాలోని, ఖండాలా ఘాట్ వద్ద మంగళవారం సాయంత్రం ఐదు గంటల సమయంలో ఒక గ్యాస్ ట్యాంకర్ బోల్తా పడింది. అందులోంచి గ్యాస్ కొద్దిగా లీకైంది. అది ప్రమాదకర ప్రొపైలైన్ గ్యాస్. అది లీకై, మంటలు అంటుకున్నా, పేలిపోయినా చాలా ప్రమాదకరం. అందుకే వెంటనే స్పందించిన అధికారులు ముందుజాగ్రత్త చర్యగా ఆ దారిలో వాహనాల్ని నిలిపివేశారు. దీంతో రోడ్డుపై వాహనాలు క్రమంగా నిలిచిపోతూ వచ్చాయి. ఘటనా స్థలానికి ట్రాఫిక పోలీసులతోపాటు ఎమర్జెన్సీ బృందాలు, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. అలాగే బీపీసీఎల్ బృందం కూడా పని చేస్తోంది. అది ప్రమాదకర గ్యాస్ కావడంతో ఆ ట్యాంకర్‌ను అంత సులభంగా అక్కడినుంచి తరలించడానికి వీల్లేదు. పైగా అది లీకవుతోంది. ఈ నేపథ్యంలో ముందుగా వాహనం నుంచి గ్యాస్ తొలగిపోయేలా చూస్తున్నారు. బుధవారం ఉదయానికి 50 శాతం గ్యాస్ తొలగించారు. ఇంకా గ్యాస్ తొలగింపు ప్రక్రియ కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. ఈ పరిస్థితుల్లో 12 కిలోమీటర్ల మేర, 18 గంటలకు పైగా వాహనాలు నిలిచిపోయినట్లు సమాచారం. దీంతో రోడ్డుపై వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అందులోనూ బస్సు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. లారీలకు సంబంధించిన డ్రైవర్లు, క్లీనర్లు వంటి వాళు రోడ్లపైనే వంట చేసుకుంటున్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తలు ధైర్యంగా ఉండండి

-మొదటిపేజీ తరువాయి

ఘోర నేరాలు చేస్తే పోలీసులు ముసుగు తొడిగి పట్టుకుని వస్తారని, హరీశ్‌రావు, కేటీఆర్‌లను అలాగే పట్టుకుని రావాల్సిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగిందన్న రేవంత్ రెడ్డి 7 కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని మాట్లాడారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఎదురే లేదని, ఎవరూ తమ విజయాన్ని అడ్డుకోలేరని చెప్పారు. అభివృద్ధిని చూసి మున్సిపల్ ఎన్నికల్లో తీర్పు ఇవ్వాలని ప్రజలను కోరారు. రేషన్ కార్డుల కోసం గతంలో పదేళ్లపాటు ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉండేదన్న ఆయన రాష్ట్రంలో 3.17 కోట్ల మందికి 6 కిలోల సన్నబియ్యం ఇస్తున్నామన్నారు. సన్న బియ్యం వచ్చిన వారు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయండని పిలుపునిచ్చారు. వరి ఉత్పత్తిలో మిర్యాలగూడ ఆసియాలోనే ముందు వరుసలో ఉందన్నారు.

రైతుభరోసా కింద రూ.6 వేల చొప్పున రూ.9 వేల కోట్లు ఇచ్చా రేవంత్ మున్సిపల్ ఎన్నికలు ముగిశాక ఈ దఫా నిధులు జమచేస్తామని వెల్లడించారు. దేశంలో అత్యధికంగా రైతుల కోసం రూ.1.10 లక్షల కోట్లు ఖర్చు చేశామని, సంక్షేమ పథకాల అమలులో ఎక్కడా వివక్ష చూపలేదన్నారు. బీఆర్ఎస్ శ్రేణులకూ ఆర్టీసీ బస్సులో ప్రయాణం, సన్నబియ్యం ఇస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలోని అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్న ఆయన నియోజకవర్గానికి 4.5 లక్షల ఇళ్లను పేదలకు అందిస్తున్నట్లు తెలిపారు. ఏప్రిల్‌లో పెట్టబోయే కొత్త బడ్జెట్‌లో లక్షలాది ఇళ్లు పేదలకు ఇస్తామన్నారు.

పేదల ఆత్మగౌరవం పెంచే బాధ్యత తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. నల్గొండ జిల్లాపై కోపంతో ఎస్ఎల్‌బీసీని ప్రాజెక్టును పక్కనపెట్టారని, ఇక్కడి ప్రజలు విషపు నీళ్లు తాగడానికి బీఆర్ఎస్ కారణం కాదా అని ప్రశ్నించారు. రెండేళ్లలో పూర్తిచేసే లక్ష్యంతో ఎస్ఎల్‌బీసీ పనులు చేపట్టామని ఈ క్రమంలో జరిగిన ప్రమాదంలో 8 మంది చనిపోయారని గుర్తుచేశారు. ఎస్ఎల్‌బీసీ ఆగిపోతే మామ, అల్లుళ్లు దావతు చేసుకున్నారన్నా ఆయన నల్గొండపై విషం చిమ్ముతున్న బీఆర్ఎస్‌కు ఓట్లు అడిగే హక్కు ఉందా? అని విమర్శలు గుప్పించారు. ఆడబిడ్డలకు రూ.27 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని రేవంత్ రెడ్డి తెలిపారు.

### అన్నీ మీ కుటుంబమే తీసుకుంది

మీకు నోటీసులు ఇస్తే అందరికీ ఇచ్చినట్లయితే ఎర్రవల్లి, జన్వాడ ఫాంహౌస్‌లు మా ప్రజలకు ఇస్తారా? అని రేవంత్ ప్రశ్నించారు. మొయినాబాద్‌లోని హరీశ్‌రావు ఫాంహౌస్‌లో అందరినీ రానిస్తారా?, రూ.వేల కోట్లు కొల్లగొట్టిన దాంట్లో నిరుద్యోగులకు ఏమైనా ఇస్తారా? అని పెదవి విరిచారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాజ్యసభలు, మంత్రి పదవులు అన్నీ మీ కుటుంబమే తీసుకుందని బీఆర్ఎస్‌ను నిలదీశారు. తెలంగాణ సమాజానికి ఏమైనా ఇచ్చారా?, చివరికి తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసుకున్న శ్రీకాంతాచారి తల్లికి కూడా ఏమీ ఇవ్వలేదని మండిపడ్డారు.



"7 కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీల్లో ఎన్నికలు జరగబోతున్నాయి. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి. ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఎదురే లేదు, మన విజయాన్ని అడ్డుకోలేరు. అభివృద్ధిని చూసి మున్సిపల్ ఎన్నికల్లో తీర్పు ఇవ్వాలి. రేషన్ కార్డుల కోసం గతంలో పదేళ్లపాటు ఎదురుచూడాల్సిన పరిస్థితి. రాష్ట్రంలో 3.17 కోట్ల మందికి 6 కిలోల సన్నబియ్యం ఇస్తున్నాం. రైతులకు గిట్టుబాటు ధరతో పాటు రూ.500 బోనస్ ఇస్తున్నాం. రైతు రుణమాఫీ కింద 25.35 లక్షల మందికి రూ.21 వేల కోట్లు ఖర్చు చేశాం. రైతు భరోసా కింద రూ.6 వేల చొప్పున రూ.9 వేల కోట్లు ఇచ్చాం. మున్సిపల్ ఎన్నికలు ముగిశాక రైతుభరోసా నిధులు జమచేస్తాం" -రేవంత్ రెడ్డి, సీఎం

తెలంగాణ కోసం సర్వం త్యాగం చేసిన జయశంకర్ జాతిపిత అవుతారని, రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీ తెలంగాణ తల్లి అవుతారని సీఎం అన్నారు. దోపిడీలు, దుర్మార్గాలు చేసిన వారు తెలంగాణ జాతిపిత ఎలా అవుతారు? అని ప్రశ్నించారు. చేసిన తప్పులకు తలవంచుకుని ముక్కు నేలకు రాయాల్సింది పోయి తెలంగాణ సమాజాన్ని క్షమాపణ కోరకుండా సిగ్గులేని వ్యాఖ్యలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2018లో జానారెడ్డి కుమారుడికి కాకుండా భాస్కర్‌రావుకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇస్తే మిర్యాలగూడ ప్రజల ఆత్మగౌరవాన్ని ఎర్రవల్లి ఫాంహౌస్‌లో తాకట్టు పెట్టారని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులు నామినేషన్లు వాపసు తీసుకోవాలని భాస్కర్‌రావు బెదిరిస్తున్నారన్న సీఎం కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరికీ భయపడాల్సిన పనిలేదని చెప్పారు.

భాస్కర్‌రావును నమ్మి ఎమ్మెల్యేను చేస్తే నాగార్జునసాగర్ ఉపఎన్నికలో జానారెడ్డి ఓటమికి పనిచేశారని రేవంత్ విమర్శించారు. రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటీలు కాంగ్రెస్ గెలిచి తీరాలని నాయకులకు సూచించారు. రూ.వేల కోట్లు తీసుకువచ్చి మున్సిపాలిటీలు అభివృద్ధి చేస్తామని, ఎన్నికల తర్వాత సాగర్, నందికొండలోని ఇళ్ల పట్టాల సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## క్యాన్సర్ మరణశాసనం కాదు
# శరీరం చెప్పే మాట వినాలి

-మొదటిపేజీ తరువాయి

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన క్యాన్సర్‌పై అందరిలోనూ అవగాహన రావాలన్నారు.

### ముందస్తు జాగ్రత్త అవసరం

క్యాన్సర్ అనగానే జీవితం ముగిసినట్లే అంతా అనుకుంటున్నారని, కానీ ఇక్కడ ఇంత మంది క్యాన్సర్ వ్యాధిని జయించిన వారిని చూస్తుంటే డాక్టర్లు ఎంతో కష్టపడుతున్నారో అర్థమవుతుందని చిరంజీవి అన్నారు. క్యాన్సర్ అనేది మనకు మరణశాసనం కాదు ముందస్తుగా గుర్తిస్తే క్యాన్సర్‌ని కూడా జయించి సాధారణ జీవితాన్ని అస్వాదించవచ్చున్నారు. ఇక్కడ ఎంతో మంది చిన్నారులను కూడా చూస్తున్నామని వారి కూడా క్యాన్సర్ బారిన పడ్డారంటే ఎంతో బాధగా ఉందన్నారు. ప్రతీ ఒక్కరూ కూడా ఈ వ్యాధిపై అవగాహన పెంచుకొని, ఆయా లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులు సంప్రదించాలని చిరంజీవి సూచించారు.

"గతంలో నా స్నేహితుడు ఒకరు క్యాన్సర్ బారిన పడితే వెంటనే గమనించి వైద్యం తీసుకున్నాడు. అప్పుడే వైద్యులు దాన్ని నివారించగలిగారు. ఇప్పుడు పదేళ్ల నుంచి హాయిగా ఉంటున్నాడు. శరీరం చెప్పే మాట అందరూ వినాలి. నాకు క్యాన్సర్ రాదులే అని నిర్లక్ష్యం చేయకూడదు. మొదటి దశలోనే దాన్ని గుర్తిస్తే 90 శాతం తగ్గించుకునే అవకాశాలు ఉన్నాయి. అమ్మాయిలకు చిన్న వయసులోనే వ్యాక్సిన్‌లు వేయిస్తే కొన్నిరకాల క్యాన్సర్ల బారిన పడకుండా కాపాడొచ్చు. మహిళలు కూడా జాగ్రత్తగా ఉండాలి. వ్యాక్సిన్‌లు తీసుకోవాలి. అందరూ జీవనశైలిలో మార్పులు చేసుకుని ఆరోగ్యకరమైన వాటిని తినాలి"

### వయసుతో సంబంధం లేకుండా వ్యాధి

అనంతరం కార్యక్రమ నిర్వాహకులు సీనియర్ కన్సల్టెంట్ సర్జికల్ ఆంకాలజిస్ట్, రోబోటిక్ సర్జన్ డా. మధు దేవరశెట్టి మాట్లాడుతూ గతంలో 40, 50 సంవత్సరాల పైబడిన వారికే



క్యాన్సర్ వ్యాధి వచ్చేది. కానీ ఇప్పుడు వయసు సంబంధం లేకుండా చిన్న వయసుల వారు అంటే 5, 10 ఏళ్ల పిల్లలు కూడా క్యాన్సర్ బారిన పడుతున్నారు. దీనికి కారణం జన్యుపరమైన లోపాలు, వంశపారంపర్యం, రేడియేషన్, రసాయన పదార్థాలు, ఎరువులు వాడకం, మద్యం, ధూమపానం, ఒత్తిడికి గురై డయాబెటిస్ ఇలా చాలా రకాల కారణాలు ఉన్నాయి. "ప్రజల్లో అవగాహన తక్కువ ఉండడంతో క్యాన్సర్ చివరి దశల్లో డాక్టర్ల దగ్గరకి వస్తున్నారు. అవగాహన అనేది చాలా కీలకం, ప్రతి ఒక్కరూ క్యాన్సర్ గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం కిమ్స్ హాస్పిటల్స్‌లో క్యాన్సర్ ఫైట్ సపోర్ట్ గ్రూప్‌ని ఏర్పాటు చేశాం. క్యాన్సర్ చికిత్స పొందిన అనంతరం సాధారణ జీవితం గడుపుతున్న రోగులు, ఇది పూర్తిగా నయం అయ్యే వ్యాధేనని, చికిత్స పట్ల భయం అవసరం లేదన్న సందేశాన్ని సమాజానికి చాటి చెప్పాలన్నదే మా ఉద్దేశ్యం" – డా.మధు దేవరశెట్టి, ఆంకాలజిస్ట్, రోబోటిక్ సర్జన్

### క్యాన్సర్‌ను జయించిన వారి అనుభవాలు

క్యాన్సర్ చికిత్స కోసం అనేక రకాలైన అత్యాధునిక చికిత్సలు అందుబాటులోకి వచ్చాయని వివరించారు. చికిత్స చేయించుకున్న తర్వాత కూడా ఎక్కువకాలం బ్రతికే అవకాశం ఉందన్నారు. సమాజంలోకి ఈ విషయం వెళ్లాల్సిన అవసరం ఎంతైన ఉందని నిర్వాహకులు వ్యాఖ్యానించారు. క్యాన్సర్‌ను జయించిన వారు తమ అనుభవాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ డైరెక్టర్ డా. సంబిత్ సాహు, మెడికల్ ఆంకాలజిస్ట్ డా. నరేందర్ కుమార్ తోట, క్యాన్సర్ చికిత్స పొందిన, పొందుతున్న వారు పాల్గొన్నారు.

## డీఎస్పీ నుంచి సిఐగా డిమోషన్

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఓ డీఎస్పీకి డిమోషన్ ఇచ్చింది. అతడికి డీఎస్పీ హోదా రద్దు చేసి ఇన్‌స్పెక్టర్ స్థాయికి తగ్గిస్తూ హోంశాఖ సంచలన ఉత్తర్వులు జారీ చేసింది. ఫోన్ అక్రమ ట్యాపింగ్ కేసులో కీలక నిందితుడు, ప్రస్తుతం సస్పెన్షన్‌లో ఉన్న దుగ్యాల ప్రణీత్ రావు డీఎస్పీ హోదాను రద్దు చేస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ అయ్యాయి. తక్కువ కాలంలోనే రూల్స్‌కు విరుద్ధంగా డీఎస్పీగా పదోన్నతి పొందటం పాటు.. ప్రొబేషన్ కాలంలోనే విధుల దుర్వినియోగానికి పాల్పడినందుకు గాను సర్కార్ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు హోంశాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సీవీ ఆనంద్ ఉత్తర్వులు జారీ చేశారు.దీంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రణీత్‌రావుకు కల్పించిన యాక్సిలరేటెడ్ పదోన్నతి క్యాన్సిల్ అయింది. ఇకపై ఆయన ఇన్‌స్పెక్టర్ హోదాతోనే కొనసాగనున్నారు. సాధారణంగా తీవ్రవాద, ఉగ్రవాద కార్యకలాపాల అణచివేతలో విశేష ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులకు మాత్రమే తక్కువ కాలంలో యాక్సిలరేటెడ్ ప్రమోషన్ కల్పించే విధానం తెలంగాణలో అమల్లో ఉంది. అలాంటి కార్యకలాపాల్లో ప్రణీత్ రావు పనిచేయకపోయినా రాజకీయ లబ్ధి కోసం డీఎస్పీగా పదోన్నతి కల్పించడం అప్పట్లోనే కలకలం రేపింది. 2007 ఎస్సై బ్యాచ్‌లో దాదాపు 300 మంది విధులు నిర్వహిస్తుండగా.. ఒక్క ప్రణీత్ రావుకు మాత్రమే డీఎస్పీగా పదోన్నతి కల్పించారు. ఈ ఘటన వివాదానికి దారితీసింది.ప్రణీత్‌రావు సర్వీస్ చూసినట్లయితే.. ఎస్సై హోదాలో 2016 అక్టోబరు 24న స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్‌కు బదిలీ అయ్యారు. 2023 డిసెంబరు 13 వరకు అక్కడే పనిచేశారు. ఎస్ఐబీలో ఉన్నప్పుడే ఇన్‌స్పెక్టర్‌గా, యాక్సిలరేటెడ్ విధానంలో డీఎస్పీగా కూడా ప్రమోషన్ పొందాడు. ఎస్ఐబీలో ఆయన నేతృత్వంలోనే స్పెషల్ ఆపరేషన్స్ టార్గెట్ ఏర్పాటైంది. 2023 అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన మరుసటి రోజు అంటే డిసెంబరు 4న ఎస్ఐబీ భవనంలోని సీసీ కెమెరాలను స్విచ్‌ఆఫ్ చేసి, ల్యాప్‌టాప్‌లు, కంప్యూటర్లలోని హార్డ్‌డిస్క్‌లు, అందులోని డేటాను ధ్వంసం చేశారు.ఈ వ్యవహారంలో ప్రణీత్‌రావు కీలకపాత్ర పోషించినట్లు సిట్ దర్యాప్తులో తేలింది. దీంతో అతడ్ని సస్పెండ్ చేయాలని నాటి ఇంటెలిజెన్స్ విభాగం అదనపు డీజీపీ 2024 జనవరి 17న ప్రభుత్వానికి సిఫారసు చేశారు. ఈ క్రమంలో అదే ఏడాది మార్చిలో ప్రణీత్‌రావును అధికారులు సస్పెండ్ చేశారు.

# పట్టు కోసం పోరు

హైదరాబాద్ నగర శివారు మున్సిపల్ ఎన్నికల్లో పాగా వేసేందుకు ప్రధాన రాజకీయ పార్టీలు వ్యూహప్రతివ్యూహాలు పన్నుతున్నాయి. ఈ కార్పొరేషన్లలో విజయావకాశాలు జీహెచ్‌ఎంసీపై పరోక్ష ప్రభావం ఉంటుందని అంచనా వేస్తున్నాయి. ఫిబ్రవరి 11న మున్సిపల్ ఎన్నికల పోలింగ్ జరుగనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శివారులో ఎన్నికల ప్రచారం జోరందుకుంది. ఆయా పార్టీల ఇన్‌ఛార్జులు, ఎమ్మెల్యేలు, జిల్లా అధ్యక్షులపై నగరాల్లో గెలుపు బాధ్యతల భారం మోపారు. ముఖ్యంగా శివారు పట్టణాల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీల మధ్య పోటీ రసవత్తరంగా సాగనుంది. సాధారణ ఎన్నికలను తలపించే విధంగా అభ్యర్థులు ప్రచారం ప్రారంభించారు. మూడు జిల్లాల పరిధిలో మొత్తం 11 మున్సిపాలిటీలకు ఎన్నికలు జరుగుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలకు, ఇంఛార్జి మంత్రికి బాధ్యతలు అప్పగించింది. రంగారెడ్డి జిల్లా ఇంఛార్జి మంత్రి శ్రీధర్‌బాబు మున్సిపాలిటీల బాధ్యత తీసుకున్నారు. మరోవైపు శివారు ప్రాంతాల్లో జెండా ఎగురవేసి కాంగ్రెస్‌కు చెక్ పెట్టాలని బీఆర్ఎస్ సైతం గట్టి ప్రయత్నాలు చేస్తోంది. బీజేపీ పట్టు నిలుపుకొనేందుకు పలు ప్రాంతాల్లో ఢీకొడుతోంది. ఆమన్‌గల్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ మధ్య ముక్కోణపు పోటీ ఉంది. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి (కాంగ్రెస్), మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ (బీఆర్ఎస్), బీజేపీ సీనియర్ నేత ఆచారికి ఈ ఎన్నికలు ప్రతిష్ఠాత్మకంగా మారాయి. అలాగే జనరల్ కేటగిరి కావడంతో పలువురు పీఠంపై కన్నేశారు. చేవెళ్ల, శంకర్‌పల్లి మున్సిపాలిటీలు జనరల్ కేటగిరి కింద ఉన్నాయి. మొయినాబాద్ ఎస్సీ జనరల్‌కు రిజర్వు అయింది. బీఆర్ఎస్ తరఫున ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి బాధ్యతలు తీసుకున్నారు. కాంగ్రెస్ తరఫున మంత్రి శ్రీధర్‌బాబు, బీజేపీ నుంచి ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి వ్యూహాలు రూపొందిస్తున్నారు. గతంలో ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ చెరోసారి గెలుపొందాయి. ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తమ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం వారు శాయశక్తులా కృషి చేస్తున్నారు. షాద్‌నగర్ మున్సిపాలిటీని బీసీలకు కేటాయించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మంత్రి శ్రీధర్‌బాబు పర్యవేక్షిస్తున్నారు. బీఆర్ఎస్ తరఫున మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పర్యవేక్షిస్తున్నారు. పటాన్‌చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ జనరల్ మహిళకు, ఇంద్రేశం ఎస్సీ మహిళకు రిజర్వు అయింది. ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి బహిరంగంగా రాకున్నా సోదరుడు బీఆర్ఎస్ తరఫున తిరుగుతున్నారు. కాంగ్రెస్ తరఫున కాటా శ్రీనివాస్‌గౌడ్ బాధ్యతలు తీసుకున్నారు. మేడ్చల్ నియోజకవర్గం అలియాబాద్ జనరల్ మహిళకు, మూడు చింతలపల్లి ఎస్సీ మహిళకు, ఎల్లంపేట్ ఎస్టీ మహిళకు కేటాయించారు. కాంగ్రెస్ తరఫున జిల్లా అధ్యక్షుడు వజ్రేష్‌యాదవ్, బీఆర్ఎస్ తరఫున ఎమ్మెల్యే మల్లారెడ్డి వ్యూహాలు రూపొందిస్తున్నారు. కాంగ్రెస్ : ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ అన్ని కార్పొరేషన్లు, అత్యధిక పురపాలక సంఘాలను దక్కించుకోవడానికి పలు ప్రయత్నాలు చేస్తోంది. లోక్‌సభ నియోజకవర్గాల వారీగా మంత్రులకు ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించింది. ఎన్నికల నోటిఫికేషన్ రాకముందు నుంచే మంత్రులతో పాటు పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ నగరపాలక, పురపాలక సంస్థల్లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొని ప్రచారానికి శ్రీకారం చుట్టారు. మంత్రులకు ఇప్పటికే దిశానిర్దేశం చేసిన ముఖ్యమంత్రి ఇన్‌ఛార్జి మంత్రుల పనితీరుకు ఈ ఎన్నికలు నిదర్శనంగా ఉంటాయని తెలిపింది. అంతేకాకుండా తమ నియోజకవర్గాల్లోని నగరపాలక, పురపాలక సంఘాలతో పాటు ఇన్‌ఛార్జులుగా ఉన్న చోట గెలిపించుకోవడానికి పెద్ద ఎత్తున ప్రచారానికి ఏర్పాట్లు చేసుకొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల జరిగే నగరపాలక, పురపాలక సంస్థల్లో కాకుండా సమీపంలోని గ్రామీణ ప్రాంతాల్లో 5 రోజులపాటు రోజుకో సభలో పాల్గొనే అవకాశం ఉంది.

### బీఆర్ఎస్ ప్రచారం

రెండేళ్లలో కాంగ్రెస్ అన్ని రంగాల్లో విఫలమైందని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్రానికి ఏమీ చేయలేదని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ వ్యూహరచన చేసింది. గత ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఏమీ నెరవేర్చలేదని బాకీ కార్డు పేరుతో ఇంటింటికి ప్రచారం చేయాలని నిర్ణయించింది. నగరపాలక, పురపాలక సంఘాల వారీగా నియమించిన ఇన్‌ఛార్జులు, జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యేలు ప్రచారంలో ముమ్మరంగా పాల్గొననున్నారు. కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, శాసనసభలో పార్టీ ఉప నాయకుడు హరీశ్‌రావు వ్యూహ రచనతో పాటు ఎన్నికల బాధ్యులుగా ఉన్న వారికి దిశా నిర్దేశం చేయడం ద్వారా ఎక్కువ స్థానాలు దక్కించుకోవాలనే ప్రయత్నాల్లో పార్టీ ఉంది.

## బీజేపీ అభ్యర్థులను గెలిపించాలి

-మొదటిపేజీ తరువాయి



కాంగ్రెస్ పాలనలో బలహీనవర్గాలకు ఎలాంటి న్యాయం జరగలేదని విమర్శించారు. వక్ఫ్ బోర్డును బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ సర్కారు యత్నిస్తోందని, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాల నిధుల్లో ప్రభుత్వం కోతపెడుతోందని ఆరోపించారు.

### బిల్లుల మంజూరుకు ఆర్ఆర్ ట్యాక్స్

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని, ఎన్నికల హామీలను ప్రభుత్వం తుంగలో తొక్కిందని, రైతు భరోసా, రుణమాఫీ, వ్యవసాయ కూలీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ఆరోపించారు. ఎస్సీలు, ఆదివాసీలు, బీసీలను ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. అన్ని వర్గాలకు న్యాయం జరగాలంటే బీజేపీని గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో కమీషన్ల పేరుతో ఆర్ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. అభివృద్ధి పనులు, బిల్లుల మంజూరుకు ఆర్ఆర్ ట్యాక్స్ కట్టాల్సిన దుస్థితి వచ్చిందని, బీజేపీకి అధికారం అప్పగించి అవినీతి, కమీషన్ల ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలించాలని పిలుపునిచ్చారు.

### పురపోరులో బీజేపీకి భారీ విజయం అందించాలి

తెలంగాణకు సముచిత స్థాయిలో కేంద్రం నిధులు మంజూరు చేస్తోందని, తెలంగాణలో రైల్వేకు రూ.5400 కోట్లకు పైగా కేటాయించిందని అన్నారు. తెలంగాణకు మూడు హైస్పీడ్ రైల్ కారిడార్లు కేటాయించిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో రెండు పారిశ్రామిక కారిడార్ల నిర్మాణం జరుగుతోందని, ప్రపంచవ్యాప్తంగా ప్రధాని మోదీ ప్రభుత్వం పట్ల ఆదరణ పెరుగుతోందని తెలిపారు. పంచాయతీ నుంచి పార్లమెంటు వరకు గెలుపు లక్ష్యంగా పని చేయాలని నితిన్ నబీన్ పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి భారీ విజయం అందించాలని కార్యకర్తలకు, ఓటర్లను ఆయన కోరారు. "రాష్ట్రంలో కమీషన్ల పేరుతో ఆర్ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారు. అభివృద్ధి పనులు, బిల్లుల మంజూరుకు ఆర్ఆర్ ట్యాక్స్ కట్టాల్సిన దుస్థితి. అవినీతి, కమీషన్ల ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలించాలి. తెలంగాణకు సముచిత స్థాయిలో కేంద్రం నిధులు మంజూరు చేస్తోంది. తెలంగాణలో రైల్వేకు రూ.5400 కోట్లకు పైగా కేటాయించింది. తెలంగాణకు మూడు హైస్పీడ్ రైల్ కారిడార్లు కేటాయించింది. రాష్ట్రంలో రెండు పారిశ్రామిక కారిడార్ల నిర్మాణం జరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా మోదీ ప్రభుత్వం పట్ల ఆదరణ పెరుగుతోంది. ఈయూతో ఒప్పందం చేసుకుని దేశాభివృద్ధికి పాల్పడుతోంది. భారత్‌పై విధించిన టారిఫ్‌లను అమెరికా తగ్గించింది. పంచాయతీ నుంచి పార్లమెంటు వరకు గెలుపు లక్ష్యంగా పని చేయాలి. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి భారీ విజయం అందించాలి."– నితిన్ నబీన్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు

ఫోన్ ట్యాపింగ్ కేసు డెయిలీ సీరియల్‌లా మారిందని, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు దొందూ దొందేనని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. తెలంగాణ అభివృద్ధికి మోదీ నేతృత్వంలో బీజేపీ జెండా ఎగరాలని, మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. పాలమూరు జిల్లాలో రైల్వే ఎలివేటెడ్ కారిడార్ ఏర్పాటు చేస్తున్నామని, రూ.50 వేల కోట్లు రైల్వే ఎలివేటెడ్ కారిడార్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

### కమల దళపతికి ఘనస్వాగతం

శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న నితిన్ నబీన్‌కు స్వాగతం పలికిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, ఎంపీలు లక్ష్మణ్, ఈటల, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రఘునందన్ రావు, ఎమ్మెల్సీలు అంజిరెడ్డి, ఏవియన్ రెడ్డి ఘనస్వాగతం పలికారు.

# సంపాదకీయం

## అంతర్జాతీయ మార్కెట్‌లో భారత్ పైచేయి

భారత ఆర్థిక వ్యవస్థ అంతర్జాతీయ స్థాయిలో ఒక నూతన శకాన్ని ఆరంభించింది. ప్రపంచవ్యాప్తంగా అగ్రగామి దేశాలతో వరుసగా కుదుర్చుకుంటున్న వాణిజ్య ఒప్పందాలతో భారత్ తన ఆర్థిక వ్యూహాన్ని పూర్తిగా మార్చేస్తోంది. ముఖ్యంగా అమెరికాతో కుదిరిన తాజా చారిత్రక వాణిజ్య ఒప్పందం భారత్ ఆర్థిక చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోనుంది. ప్రపంచ స్థూల దేశీయ ఉత్పత్తిలో సగానికి పైగా వాటా కలిగిన దేశాలతో భారత్ ప్రస్తుతం వాణిజ్య బంధాలను కలిగి ఉండటం ఇక్కడ గుర్తించాల్సిన విషయం. కేవలం కొన్ని రోజుల వ్యవధిలోనే రెండు కీలకమైన అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాలపై సంతకాలు చేయడం ద్వారా దేశం తన వ్యూహాత్మక దౌత్యాన్ని అనుసరిస్తోంది. భారత్, అమెరికా మధ్య ట్రేడ్ డీల్ కు అంగీకారం జరిగిన తరువాత రష్యా చమురు కొనుగోలు హాట్ టాపిక్ అవుతోంది. అయితే రష్యా ముడి చమురును కొనడం పూర్తిగా ఆపివేయడం వల్ల ఇండియాకు సమస్యలు ఏర్పడవచ్చు. రేటింగ్ ఏజెన్సీ మూడీస్ ఫిబ్రవరి 3 తన నివేదికలో, భారత్ ఇటీవల నెలల్లో రష్యా నుండి ముడి చమురును కొనడం క్రమంగా తగ్గించిందని పేర్కొంది. అందుకు అమెరికానే కారణం అని తెలిసిందే. అయితే పూర్తి కొనుగోళ్లను ఒక్కసారిగా నిలిపివేస్తే ఆర్థికాభివృద్ధికి చాలా ఇబ్బందికరంగా ఉంటుంది. ఇది దేశంలో సరఫరా లోటుకు కారణంగా మారవచ్చు. చమురు ధరలు పెరిగి ద్రవ్యోల్బణంపై ప్రభావం చూపవచ్చు అని కొందరు నిపుణులు అంచనా వేశారు. ఎందుకంటే భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద చమురు దిగుమతిదారులలో ఒకటి. అమెరికాతో డీల్ కోసం భారత్ కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుంది. రష్యా నుంచి కాకుండా ఇతర దేశాల నుంచి చౌక ధరకు ముడి చమురు కొనడం సవాల్‌గా మారనుంది. ఇది ప్రపంచ వ్యాప్తంగా ధరల పెరుగుదలకు కారణం అవుతుందని, భారత్ వంటి అతిపెద్ద దిగుమతి చేసుకునే దేశంలో ద్రవ్యోల్బణం పెరిగే ప్రమాదం ఉందని మూడీస్ స్పష్టంగా పేర్కొంది. ఆర్థికాభివృద్ధిలో ఇబ్బందులను నివారించడానికి భారతదేశం వెంటనే అన్ని రష్యా నుంచి ముడి చమురు కొనుగోళ్లను ఆపివేసే అవకాశం లేదని ఏజెన్సీ తెలిపింది. అమెరికా భారత వస్తువులపై టారిఫ్ 50 శాతం నుండి 18 శాతానికి తగ్గించిన వాణిజ్య ఒప్పందం కోసం వచ్చింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత్ త్వరలో రష్యా చమురును కొనడం ఆపివేస్తుందన్నారు. ఇకనుంచి వెనిజులా నుండి ఎక్కువ చమురును కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. భారత్ అమెరికా నుండి 500 బిలియన్ డాలర్లకు పైగా ఉత్పత్తులను కొనుగోలు చేస్తుందని, ఇందులో ముడి చమురు కూడా ఉంటుందని ట్రంప్ అన్నారు. అయితే, ప్రధాని మోదీ మాత్రం టారిఫ్ తగ్గించడంపై మాత్రమే మాట్లాడారు. కానీ రష్యా చమురును ఆపివేయడం గురించి స్పష్టత ఇవ్వలేదు. రష్యా చమురు కొనుగోలు కారణంగా విధించిన అదనపు 25 శాతం పెనాల్టీ సుంకాన్ని తొలగించారని, అలాంటి కొనుగోళ్లను ఆపివేయడానికి భారత్ అంగీకరించిందని వైట్ హౌస్ అధికారి పేర్కొన్నారు. అయితే, మూడీస్ విశ్లేషణ ప్రకారం, భారత్ ఈ మార్పును నెమ్మదిగా అమలు చేస్తుంది, ఎందుకంటే తక్షణ మార్పు భారత్ ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. ఈ ఒప్పందం ఆభరణాలు, రత్నాలు, టెక్స్‌టైల్ వంటి రంగాలలో భారత ఎగుమతులకు ప్రయోజనం చేకూరుస్తుంది, ఎందుకంటే అమెరికా భారత్‌కు అతిపెద్ద ఎగుమతి మార్కెట్. డీల్ ప్రకటన తర్వాత, స్టాక్ మార్కెట్లో జోరు కనిపించింది. నిఫ్టీ దాదాపు 3 శాతం పెరగగా, రూపాయి బలపడి డాలర్‌కు 90.40 వద్దకు చేరుకుంది. భారత్ వాణిజ్య శాఖ గడిచిన 12 నెలల్లో అత్యంత చురుగ్గా వ్యవహరించింది. అమెరికాతో కుదిరిన తాజా ఒప్పందానికి కొద్ది రోజుల ముందే భారత్, యూరోపియన్ యూనియన్‌తో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్‌పై సంతకాలు చేసింది. ఒకే సంవత్సరంలో ప్రపంచంలోని రెండు అతి పెద్ద ఆర్థిక శక్తులతో కుదుర్చుకోవడం భారత ఆర్థిక చరిత్రలో ఇదే తొలిసారి. వీటితోపాటు బ్రిటన్, ఓమన్, న్యూజిలాండ్‌తో కూడా భారత్ వాణిజ్య ఒప్పందాలను పూర్తి చేసుకుంది. ఈ ఐదు దేశాలు సహా భారత్‌కు చెందిన మొత్తం జీడీపీని లెక్కిస్తే అది ప్రపంచ మొత్తం జీడీపీలో సుమారు 50 నుంచి 55 శాతం వరకు ఉంటుంది. కేవలం భారత్, యూరోపియన్ యూనియన్ వాటానే ప్రపంచ జీడీపీలో 25 శాతంగా ఉంది. గణాంకాలు అంతర్జాతీయ మార్కెట్‌లో భారత్ ఎదుగుతున్న శక్తిని స్పష్టం చేస్తున్నాయి. ఈ ఒప్పందం భారత్‌కు పొరుగు దేశాలైన బంగ్లాదేశ్ వియత్నాం, థాయ్‌లాండ్‌లతో పోలిస్తే గొప్ప పోటీతత్వాన్ని కల్పించనుంది. ప్రస్తుతం అమెరికా విధించిన కొత్త నిబంధనల ప్రకారం... బంగ్లాదేశ్‌పై 20 శాతం, వియత్నాం 20 శాతం, థాయిలాండ్‌పై 19 శాతం టారిఫ్‌లు ఉన్నాయి. కానీ భారత్‌కు ఇది కేవలం 18 శాతానికి తగ్గడం వల్ల అమెరికా మార్కెట్‌లో భారతీయ వస్తువుల ధరలు తగ్గి గిరాకీ పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అమెరికా ప్రథమ స్థానంలో ఉండగా, యూరోపియన్ యూనియన్ ద్వితీయ స్థానంలో ఉంది. భారత్ ఇప్పటికే ప్రపంచంలో నాల్గో అతి పెద్ద ఆర్థికవ్యవస్థగా ఉంది. బ్రిట్ కూడా టాప్ -5 ఆర్థిక వ్యవస్థల జాబితాలో కొనసాగుతోంది. ఈ ప్రభావవంతమైన ఆర్థిక శక్తులన్నీ ఇప్పుడు భారత్‌తో దృఢమైన వాణిజ్య బంధాన్ని కలిగి ఉన్నాయి. ప్రపంచ మొత్తం వాణిజ్యంలో ఈ కూటమి వాటా 38 నుంచి 40 శాతం వరకు ఉన్నట్టు లెక్కలు చూస్తున్నాయి. ఇవే కాకుండా, భారత్ ఇప్పటికే జపాన్, దక్షిణ కొరియా, ఆసియాన్ దేశాలు, సార్క్ దేశాలు, మారిషస్, యూఏఈ , ఆస్ట్రేలియా వంటి దేశాలతో ప్రాంతీయ, స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను కలిగి ఉంది. తాజా ఒప్పందాలతో భారత తయారీ రంగం సేవా రంగానికి అంతర్జాతీయ మార్కెట్లు భారీగా అందుబాటులోకి రానున్నాయి. భారత్ తన వాణిజ్య విధానాల్లో చూపిస్తున్న ఈ దూకుడు ప్రపంచ దేశాలను ఆశ్చర్యానికి గురి చేస్తోంది. చైనా వంటి దేశాలపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలని చూస్తున్న పాశ్చాత్య దేశాలకు భారత్ ఇప్పుడు ఒక నమ్మకమైన, బలమైన ప్రత్యామ్నాయంగా కనిపిస్తోంది. సుంకాల తగ్గింపు వ్యూహాత్మక భాగస్వామ్యాలు, స్థిరమైన ఆర్థిక వృద్ధి భారత్‌ను త్వరలోనే 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ దిశగా నడిపిస్తాయనడంలో ఎటువంటి సందేహం లేదని నిపుణులు అంటున్నారు.

# కులగణనపై ఓబీసీల సందేహాలు

అసలే బీసీలను బీజేపీ ప్రభుత్వం పట్టించుకుంటోంది అంతంతమాత్రమే!! ఇప్పుడు జనగణనలో కులగణనను కేంద్రం చేస్తున్నప్పటికీ ఓబీసీ కాలం క్యాస్ట్ లేకపోవడం తీరని అన్యాయం. జాతీయ జనగణనలో భాగంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న కులగణన డాక్యుమెంట్‌లో ఎస్సీ, ఎస్టీల కాలమ్ పెట్టినప్పటికి ఓబీసీ కాలమ్ లేకుండా కులం అనే కాలమ్ మాత్రమే పెట్టి బీజేపీ ప్రజలను మోసం చేస్తోంది. దేశ జనాభాలో 52 శాతం ఉన్న బీసీలకు సరైన లెక్కలే లేవని, బీసీలకు అందాల్సిన రిజర్వేషన్ అందడం లేదు. ఇక తాజా కులగణనలో బీసీ కాలమ్ లేకపోవడం యావత్ బీసీ ప్రపంచానికే ప్రమాదకరం.. ఇప్పటికే బీసీలకు తీవ్ర అన్యాయం జరిగింది. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం వారిని వాడుకుంటున్నారు.. 75 ఏళ్లుగా బీసీల కులగణన లేకపోవడం దురదృష్టకరం, 33 అంశాల్లో ప్రత్యేకంగా 'బీసీ కాలమ్' ఉండాలి. అన్ని వర్గాలకు న్యాయం జరగాలని అన్నారు. అందుకోసం కులగణనలో ఎస్సీ, ఎస్టీలలో పాటు బీసీలకు కాలమ్ ఉండాలి!

జనగణన 2021లో చేయాల్సి ఉండగా కొవిడ్ కారణంగా చేయలేదు. కులగణనపై అన్ని రాష్ట్రాల్లో డిమాండ్ రావటంతో కేంద్రం అందుకు అంగీకరించిందని స్పష్టంగా తెలుస్తోంది. ఎస్సీ, ఎస్టీల కాలం పెట్టి, ఓబీసీ అని లేకుండా కులం అనే కాలం మాత్రమే డాక్యుమెంట్‌లో పెట్టారు. బీసీల విషయంలో ఎంత గందరగోళం ఉంటుందో ఆలోచించాలి.. కుల గణన విషయంలో బీజేపీ మాట తప్పినట్టు స్పష్టంగా తెలుస్తోంది. కులగణలో కులం కేటగిరీతో పాటు సబ్ కేటగిరీ ఉండాలి. జనగణనలో బీసీలను మోసం చేసే కుట్ర జరుగుతోంది. కులాల పేర్లతో పంచాయితీ పెట్టి ప్రజలను విడదీయడమే వీరి ప్లాన్ అని అనిపిస్తోంది. 1953లో, 1979లో, 2017లో ఏర్పడిన బీసీ కమిషన్ల సిఫార్సులు అరకొరగానే అమలయ్యాయి. ఒక కమిషన్ గడువును 13 సార్లు పొడిగించినా ఇంతవరకు నివేదికను ప్రభుత్వానికి సమర్పించలేదు. 2011లో జరిగిన సామాజిక ఆర్థిక కుల గణన వివరాలు ఉన్నాయని చెప్పిన కేంద్రం ఆ వివరాలు ఎందుకో బయట పెట్టకుండా దాటవేసింది. దేశంలో సగానికి పైగా జనాభా ఉన్న బీసీల విషయంలో కేంద్రం లెక్కలేనితనం చూపడం దారుణమైనది. దేశంలో బీసీలు ఎంతమంది ఉన్నారు వీళ్ల ఆర్థిక స్థితి గతులేమిటి వీరి చదువులు ఎలా ఉన్నాయి వీరి ఉద్యోగ అవకాశాలేమిటి లాంటి విషయాలలో ఇప్పటి వరకూ ఓ క్లారిటీ లేదు.. పశువుల, వన్య ప్రాణుల లెక్కలను క్రమం తప్పకుండా తీసే ప్రభుత్వానికి, బీసీ లెక్కలు తీయాలన్న విజ్ఞతను కనబరచపోవడం అమానవీయం. బీసీలను పశువులకన్నా తక్కువ చేసి చూడడం దుర్మార్గం. దేశంలో మెజారిటీ ప్రజలైన బీసీల అభివృద్ధిని, సంక్షేమాన్ని గాలికి వదిలేసి మాది ప్రజారంజక ప్రభుత్వం అని చెప్పుకోవడం సిగ్గుచేటు. హక్కుల సాధనకు ఉద్యమించిన రైతులను జైళ్లపాలు చేశారు.. ఉద్యమకారులపై పి.డి., ఉగ్రవాద చట్టాలను అమలు చేశారు. ఇలాంటి చర్యలు గతంలో ఎప్పుడూ ఈ దేశంలోని ప్రజలు ఎదుర్కొలేదు. ఇప్పటికైనా బీసీల ప్రధాన డిమాండ్‌ను పూర్తి చేయడం కేంద్రానికి కూడా చాలా మంచిది. దేశంలో బీసీల జనాభా 70 కోట్లు, మొత్తం జనాభాలో ఇది 56% అని అంచనా. 90 ఏళ్ల నాటి డేటా ఆధారంగానే కొనసాగుతున్న రిజర్వేషన్లు.. కులాల లెక్కలతోనే బీసీల అసలు జనాభా తెలుస్తుంది. కుల గణన చేపట్టాలంటూ డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. పది సంవత్సరాలకు ఓ సారి దేశంలో జనాభాను లెక్కిస్తున్నా.. అందులో దళితులు, ఆదివాసీల సంఖ్య పైన మాత్రమే స్పష్టమైన సమాచారాన్ని సేకరిస్తున్నారు. అయితే జనాభాలో ఓబీసీతో పాటు ఏఏ కులాల వారు ఎంతమంది ఉన్నారన్న సమగ్ర సమాచారం సేకరించడం లేదు. దేశంలో బడుగు, బలహీన వర్గాలకు బీజేపీ పార్టీ దశాబ్దాలుగా తీవ్ర అన్యాయం చేస్తూనే ఉంది. సామాజిక న్యాయం పేరుతో మాటలు చెప్పే బీజేపీ, అధికారంలో ఉన్న చోట బీసీలకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించ డంలో పూర్తిగా విఫలమైంది. బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం పెరగాలంటే రిజర్వేషన్ల పెంపు తప్పనిసరి. ఈ విషయంలో ప్రభుత్వం తక్షణమే స్పష్టమైన నిర్ణయం తీసుకుని అమలు చేయాలి.

# అడ్వర్టయింజింగ్ దిగ్గజం ఏజీకే

మానవులు పుడతారు. చనిపోతారు. కొంతమంది మాత్రమే తమ జీవితంలో మేథో మథనంతో, స్వయం కృషితో, ప్రజలకు గుర్తుండే, పనులు చేసి, చిరస్థాయిగా నిలిచి పోతారు. ప్రచార రంగంలో అలాంటి కృషి చేసి ప్రత్యేక గుర్తింపు పొందిన వ్యాపార దిగ్గజం ఎ.జి.కృష్ణమూర్తి. దేశంలోనే ప్రచార రంగంలో తనదైన ముద్ర వేసుకున్న 'ముద్ర' వ్యవస్థాపకుడు ఎ.జి.కృష్ణమూర్తి. ముద్రా కమ్యూనికేషన్స్ (ఓబీటతీజీ అనీఎబీనితిఇజీబితినీనిబ) సంస్థాపక అధ్యక్షుడు ఎ. జి. కృష్ణమూర్తి. కేవలం 35 వేల నగదు తో, ఒకే ఒక క్లయింట్ తో వ్యాపార ప్రకటనా సంస్థ స్థాపించి, కేవలం తొమ్మిదేళ్ళల్లో ముద్రా భారతదేశంలో ఉన్న పెద్ద వ్యాపార ప్రకటనా సంస్థలలో మూడవ స్థానాన్ని, స్వదేశీ వ్యాపార ప్రకటనా సంస్థలలో ప్రథమ స్థానాన్ని చేరుకునేలా కృషి చేశారు. ప్రభుత్వంలో చిన్న గుమస్థా ఉద్యోగంతో ప్రారంభించిన ఎ. జి. కె. తెలుగువారు గర్వించదగ్గ అతి ఉన్నత స్థాయికి చేరుకున్నారు. ధీరూభాయ్ అంబానీకి అతి చేరువలో ఉండి ఈ సంస్థని ఇంత త్వరగా ఉన్నత స్థాయికి లేవనెత్తి ఆయనచేత శభాష్ అనిపించు కున్నారు. ఎ.జి.కృష్ణమూర్తి (అచ్యుతాని గోపాల కృష్ణమూర్తి) 1942, ఏప్రిల్ 28న గుంటూరు జిల్లా వినుకొండలో జన్మించారు. అయన ముద్రా కమ్యూనికేషన్స్ సంస్థాపక అధ్యక్షులు. తెలుగువారు గర్వించదగ్గ వ్యాపార దిగ్గజం. ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి చరిత్రలో బి.ఏ హానర్స్ పట్టా పుచ్చుకొని 1968లో 60, 70వ దశకాలలో వస్త్ర పరిశ్రమలో బాగా పేరున్న కాలికో మిల్స్ లో గిరాబెన్ సారాభాయికి సహాయకుడిగా చేరారు. 1972లో అదే కంపెనీకి చెందిన వ్యాపార ప్రకటన సంస్థ అయిన "శిల్పా అడ్వర్టైజింగ్" లో అకౌంట్ ఎగ్జిక్యూటివ్ గా పదోన్నతి పొందారు. 1976లో రిలయన్స్ సంస్థలకు అడ్వర్టైజింగ్ మేనేజరుగా చేరి, నాలుగు సంవత్సరాలు తిరక్కుండానే సొంత వ్యాపార ప్రకటనా సంస్థ "ముద్రా కమ్యూనికేషన్స్" ను 1980, మార్చి 25న



స్థాపించారు. రిలయన్స్ సంస్థ ప్రధాన కార్యాలయంలో అడ్వర్టయిజింగ్ డైరెక్టర్‌గా చేరిన ఏజీకే అడ్వర్టయి జింగ్ రంగంలో శిఖర సదృశుడైన ఫ్రాంక్ సియాయిస్‌తో కలసి అద్భుతాలు చేశారు. రిలయన్స్ సంస్థ ఉత్పత్తి చేసిన సిల్కు చీరలూ, ఇతర దుస్తులకూ విమల్ బ్రాండ్‌తో ప్రకటనలు తయారు చేయడంలో ఫ్రాంక్ అనేక విన్యాసాలు చేశారు. 'ఓన్లీ విమల్' అన్నది అందరికీ, ఎప్పటికీ గుర్తు ఉండే సృజనాత్మక ప్రకటన. విమల్ కోసం తయారు చేసిన మొదటి అడ్వర్టయిజ్ మెంట్ ... "ఒక స్త్రీకి ఎన్నెన్నో మనోభావాలు". అడ్వర్టయిజ్ మెంటు రకరకాల రూపాలు సంతరించుకొని అత్యధికంగా పత్రికలలో, రేడియోలలో వచ్చి విమల్ చీరలకు అసాధారణమైన ఆదరణ తెచ్చింది. ఫ్రాంక్ సియాయిస్ సొంత ఏజెన్సీ పెట్టుకున్న తర్వాత, రిలయన్స్ ప్రత్యర్థులు ఆయన క్లయింట్లు అయిన కారణంగా రిలయన్స్ స్వయంగా ఒక అడ్వర్టయిజింగ్ ఏజెన్సీని నెలకొల్పాలనీ, దానికి 'ముద్ర' అని పేరు పెట్టాలనీ ఏజీకే చేసిన సూచనను ధీరూభాయ్ అంబానీ ఆమోదించారు. ఆయన రూ. 35 వేల నగదు తోను ఒకే ఒక క్లయింట్ తోను వ్యాపార ప్రకటనా సంస్థ స్థాపించారు. కేవలం తొమ్మిదేళ్ళల్లో ముద్రా భారత దేశంలో ఉన్న పెద్ద వ్యాపార ప్రకటనా సంస్థలలో మూడవ స్థానాన్ని, స్వదేశీ వ్యాపార ప్రకటనా సంస్థలలో ప్రథమ స్థానాన్ని చేరుకుంది. 1980లో ముద్ర వెలిసింది. ఒక వెలుగు వెలిగింది. కార్పొరేట్ రంగంలో "అడ్వర్టయింజింగ్ జీనియస్"గా ఏజీకే గుర్తింపు పొందారు. దేశ వ్యాప్తంగా విమల్ షోలు నిర్వహించి విమల్ విజయ పరంపరను కొనసాగించడంలో ఏజీకేది అద్వితీయమైన పాత్ర. 'ఐ లవ్ యూ రస్నా' కూడా ఆయన సృష్టే. ప్రభుత్వంలో చిన్న గుమస్థా ఉద్యోగంతో ప్రారంభించిన ఎ. జి. కె. తెలుగువారు గర్వించదగ్గ అతి ఉన్నత స్థాయికి చేరుకున్నారు. ధీరూభాయ్ అంబానీకి అతి చేరువలో ఉండి ఆ సంస్థను అంత త్వరగా ఉన్నత స్థాయికి లేవనెత్తి ఆయన చేత శభాష్ అనిపించు కున్నారు. ఆయన తమ అనుభవాలను పుస్తకాల రూపంలోనూ, పత్రికా శీర్షికల ద్వారా రాసి యువతను ఉత్తేజ పరిచారు. కృష్ణమూర్తి తెలుగు పత్రికలో వారం వారం అనే శీర్షికను, ఆంగ్ల పత్రికలలో ఏజికె స్పీక్ (ంఉఐ రాజూవజీని) అనే శీర్షికను రాశారు. ఆయన 'ధీరూభాయిజమ్' అనే పేరుతో తెలుగులో, ఇంగ్లీష్‌లో పుస్తకం రాశారు. 'ఎదురీత' పేరుతో మరో పుస్తకం రాశారు. వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేసే ఆయన రచనలను వివిధ భారతీయ భాషలలోకి అనువదించారు. 'ఇదండీ నా కథ' అనేది ఏజీకే ఆత్మకథ. అదే ఆయన చివరి రచన. అంచెలంచెలుగా ఎదుగుతూ యాడ్స్ రంగ దిగ్గజ వ్యక్తుల్లో ఒకరిగా పేరు తెచ్చుకున్న కృష్ణమూర్తి తెలుగు, ఆంగ్లంలో 15కు పైగా పుస్తకాలు రచించారు. 2013లో ఇఫ్ యు కెన్ డ్రీమ్ పేరుతో తన ఆత్మకథను పుస్తక రూపంలో విడుదల చేశారు. ముద్రా కమ్యూనికేషన్స్ చైర్మన్‌గా పదవీ విరమణ చేసిన తర్వాత ఎ.జి.కె. బ్రాండ్ కన్సల్టింగ్‌ను స్థాపించారు. కాలమిస్టుగా, రచయితగా ఆంగ్లంలోనూ, తెలుగులోనూ పలు వ్యాసాలు, పుస్తకాలు ప్రచురించారు. ఆయన పుస్తకాలు అతి కొద్దికాలంలో పలు భారతీయ భాషల్లో ప్రచురింపబడి, ఎంతో మందికి స్ఫూర్తినిచ్చి ఒక కొత్త ఒరవడిని సృష్టించాయి. ఆయన 73వ యేట ఫిబ్రవరి 5, 2016న హైదరాబాదులో మరణించారు.

# కళారంగ ఘనాపాఠి గరికపాటి

కళలు సామాజిక ప్రగతికి దోహదం చెయ్యాలని, జనాన్ని చైతన్య స్ఫూర్తితో ముందుకు నడిపించాలని, అందుకు కళలు కరదీపికలు కావాలని ప్రతికరణ శుద్ధిగా నమ్మి ఆ లక్ష్య సాధనకు జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి గరికపాటి రాజారావు. కళ ప్రజాచైతన్యం కోసమేనని నమ్మి, జీవితాన్ని కళకే అంకితం చేసిన ప్రజా కళాకారుడు, ప్రజావైద్యుడు రాజారావు. నాటకరంగం ద్వారా ప్రజాకళా రంగానికి దిక్సూచిగా నిలచిన వైతాళికుడు డాక్టర్ గరికపాటి రాజారావు. తెలుగు నాటక రంగంలో అతి నవీన భావాలతో వినూత్న విలువలను ఆవిష్కరించి తెలుగు నాటక దశను, దిశను మార్చి సామాన్య ప్రజల సాంస్కృతిక సైనికుడిలా నిలచిన కళాస్రష్ట ఆయన. ప్రముఖ నటీనటులు జమున, అల్లు రామలింగయ్యను వెండితెరకు పరిచయం చేసిన ఘనత ఆయనదే. గరికపాటి రాజారావు (ఫిబ్రవరి 5, 1915 – సెప్టెంబరు 8, 1963) తెలుగు సినిమా దర్శకుడు, నాటకరంగ ప్రముఖుడు, ఆంధ్ర ప్రజానాట్య మండలి వ్యవస్థాపకులు. ప్రజానాట్య మండలి సాంఘిక నాటకాలకు పెద్దపీట వేసింది. ఈ నాటక సంఘం ద్వారా అనేకమంది ప్రతిభా వంతమైన కళాకారులు పరిచమయ్యారు. చెప్పికోదగిన వారిలో దేవిక, అల్లు రామలింగయ్య, సంగీత దర్శకులు మోహన్ దాస్, టి.చలపతిరావులు, నృత్యదర్శకుడు వేణుగోపాల్, రచయితలు సుంకర సత్యనారాయణ, వాసిరెడ్డి భాస్కరరావు, బుర్రకథ కళాకారుడు షేక్ నాజర్ ఉన్నారు. రాజారావు 1915 ఫిబ్రవరి 5వ తేదీన రాజమండ్రిలో గరికపాటి కోటయ్య, దేవరా రామలింగమ్మల దంపతులకు జన్మించారు. చిన్నప్పుడే కాకినాడలోని ఆదిభట్ల నారాయణదాసు హరికథకు వెళ్లి, పాటకు తగిన తాళం వేసి తన ప్రతిభను నిరూపించుకుని అభినందనలు పొందారు. చదువు కుంటున్న రోజుల్లో విచిత్ర వేషధారణలో ఆసక్తి చూపించిన రాజారావు, హరిశ్చంద్ర నాటకంలోనూ ఓ వేషం



ధరించి పాఠశాల అధ్యాపకుల మెప్పు పొందారు. తరువాత విజయ నగరంలో మేనమామ సుబ్రహ్మణ్యం ఇంట చేరి ఎస్ఎస్ఎల్‌సి పూర్తి చేశారు. రాజారావుకు 15వ ఏటనే నాగేశ్వరమ్మతో వివాహం జరిగింది. తండ్రి ఉద్యోగం చేసిన సికిందరా బాదు లాలాగూడ వర్క్‌షాపులో చిన్న గుమాస్తాగా జీవనం సాగిస్తూ, పై ఉద్యోగి పీడన భరించలేక దానికి రాజీనామా చేసి 1937లో మద్రాసు చేరారు. మద్రాసులో ఎల్.ఐ.యం చదువుతున్న రోజులో పుచ్చలపల్లి రామచంద్రారెడ్డి (పుచ్చలపల్లి సుందరయ్య సోదరుడు) డాక్టర్ రామదాసు ఆయనకు ప్రాణ స్నేహితులు. అలాంటి స్నేహ వాతావరణ ప్రభావం వలన రాజారావు మార్క్సిస్టు రాజకీయ ఉద్యమాలవైపు ఆకర్షితులయ్యారు. మద్రాసలో చదువుతున్నప్పుడే సహ విద్యార్థులతో కలిసి గుళ్లపల్లి నారాయణ మూర్తి రచించిన విడాకులు నాటకానికి దర్శకత్వం వహించాడు. మద్రాసులో రాజారావు దర్శకత్వంలో ప్రదర్శించిన షాజహాన్ నాటకం సంచలనాన్ని సృష్టించింది. షాజహాన్‌గా ఎస్వీఆర్ సాంబశివరావు, జహనారాగా డాక్టర్ కొర్రపాటి గంగాధరరావు, ఔరంగజేబుగా రాజారావు అద్భుతంగా నటించి పలువురి ప్రశంసలు పొందారు. ఆ నాటకంలో రాజారావుకు సుప్రసిద్ధ నటుడు రూపశిల్పి దేవీప్రసాద్ రాయ్ చౌదరి మేకప్ చేయడం విశేషం. మద్రాసులో విద్యార్థులను సమీకరించి భమిడిపాటి బాగుబాగు, గాలి బాల సుందరరావు అపోహ వంటి నాటకాలను ప్రదర్శించారు. వృత్తి రీత్యా వైద్యుడైన రాజారావు ఉచితంగా వైద్య సేవలు అందించడానికి విజయవాడలోని పోరంకిలో ప్రజా వైద్యశాల నెలకొల్పి ఫీజులు తీసుకోకుండా మందులు కూడా తనే కొనుగోలు చేసి ఉచితంగా రోగులకు సేవ చేసేవారు. కొంతకాలం రాజమండ్రి లోనూ ప్రజావైద్యశాల నిర్వహించారు. రాజారావు 1953లో పుట్టిల్లు సినిమాను స్వయంగా నిర్మించి దర్శకత్వం వహించారు. ఈ సినిమాలో ప్రముఖ నటీనటులు జమున, అల్లు రామలింగయ్యను వెండితెరకు పరిచయం చేశారు. పుట్టిల్లు సినిమాలో వివిధ నటులు తమ నటనకు ప్రశంసలందుకున్నా ఈ సినిమా ఆర్థికంగా లాభించ లేదు. దానితో రాజరావు ఆర్థికంగా దెబ్బతిని అప్పుల పాలయ్యారు. కానీ వృత్తిరీత్యా వైద్యుడైన రాజారావు సంఘసేవ మాత్రం ఆపలేదు. ఒక్క రూపాయికి వైద్యం చేసిన సేవా తత్పరులు. పేదవారికి ఉచితం వైద్యం చేస్తుండేవారు. ఆ తరువాత ఈయన 1962లో విడుదలైన ఆరాధన వంటి సినిమాల్లో చిన్నాచితక పాత్రలు కూడా పోషించారు. ఆరాధనలో రాజశ్రీకి తండ్రి షావుకారు పాత్ర వేశారు. జైభవానీ నాటకాన్ని ప్రదర్శించే సమయంలో గుండెపోటు రావడంతో తీవ్ర అస్వస్థులయ్యారు. అదే సమయంలో దేవుడుచేసిన మేలు చిత్రాన్ని నిర్మించినా ఆర్థిక కారణాలవల్ల ఆ చిత్రం విడుదల కాలేదు. మానసికంగా కుంగిపోయిన రాజారావు 1963 సెప్టెంబరు 8న మద్రాసులో మరణించారు.

# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

## ఇందిర మహిళా శక్తి భవనానికి భూమి పూజ చేసిన సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**వెల్దండ మండల కేంద్రంలోని 7 వార్డులలో 10 లక్షలతో నిర్మాణం చేపడుతున్న ఇందిరమ్మ మహిళా శక్తి భవన్ నిర్మాణానికి గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ లు స్థానిక పాలకవర్గంతో కలిసి భూమి పూజ చేశారు. అదేవిధంగా ఆరు లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, ఉప సర్పంచ్ ఎర్ర శీను, గ్రామ వార్డు మెంబర్లు గోసుల కొండయ్య, గుద్దటి కిష్టాలు, మల్లేశ్వరి రంగనాథం, జంగిలి సునీత ఆనంద్, రేవెల్లి మానస రాజు, మారపల్లి శ్రీను,పిల్లి దేవేందర్, కవిత రమేష్, మసిగుండ్ల వెంకటేష్, బాదేపల్లి రమేష్, శిరసనగండ్ల శేఖర్, వాణి పురుషోత్తం చారి, రాఘవేందర్ రెడ్డి, ఎండి అమిద్, మట్ట నాగేశ్వర్, కృష్ణ ముదిరాజ్, కాషారపు వెంకటయ్య, పుట్ట యాదయ్య, పుల్లయ్య,మల్లయ్య, మాసుల బాలరాజ్, మట్ట నిరంజన్, రేవల్లి రాజు, గుద్దటి నారాయణ, సుధాకర్, కృపానందం,శేఖర్, శ్రీను, మల్లేష్, మట్ట భరత్ గౌడ్, తుంగ శీను, ఈదులపల్లి శ్రీనివాస్, అధికారులు పంచాయతీ రాజ్ ఎ ఈ సురేందర్ రెడ్డి, కార్యదర్శి గిరి, గ్రామ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు మహిళా శక్తి భవనానికి శంకుస్థాపన. భూమి పూజ చేసిన సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య



గౌడ్.మండల కేంద్రంలోని 7 వార్డులలో 10 లక్షలతో నిర్మాణం చేపడుతున్న ఇందిరమ్మ మహిళా శక్తి భవన్ నిర్మాణానికి గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ లు స్థానిక పాలక వర్గంతో కలిసి భూమి పూజ చేశారు. అదేవిధంగా ఆరు లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, ఉప సర్పంచ్ ఎర్ర శీను, గ్రామ వార్డు సభ్యులు గోసుల కొండయ్య, గుద్దటి కిష్టాలు, మల్లేశ్వరి రంగనాథం, జంగిలి సునీత ఆనంద్, రేవెల్లి మానస రాజు, మారపల్లి శ్రీను,పిల్లి దేవేందర్, కవిత రమేష్, మసిగుండ్ల వెంకటేష్, బాదేపల్లి రమేష్, శిరసనగండ్ల శేఖర్, వాణి పురుషోత్తం చారి, రాఘవేందర్ రెడ్డి, ఎండి అమిద్, మట్ట నాగేశ్వర్, కృష్ణ ముదిరాజ్, కాషారపు వెంకటయ్య, పుట్ట యాదయ్య, పుల్లయ్య, మల్లయ్య, మాసుల బాలరాజ్, మట్ట నిరంజన్, రేవల్లి రాజు, గుద్దటి నారాయణ, సుధాకర్, కృపానందం,శేఖర్, శ్రీను, మల్లేష్, మట్ట భరత్ గౌడ్, తుంగ శీను, ఈదులపల్లి శ్రీనివాస్, అధికారులు పంచాయతీ రాజ్ ఎ ఈ సురేందర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి గిరి, గ్రామ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## ముత్తూట్ ఫౌండర్లకు జయంతి వేడుకలు



**అగ్నిధార న్యూస్ గోదావరిఖని టౌన్ ఫిబ్రవరి: 04** ముత్తూట్ ఫౌండర్ల జయంతి వేడుకలను పురస్కరించుకొని ఇరువురికి ముత్తూట్ మనీ లిమిటెడ్ గోదావరిఖని మార్కండేయ కాలనీ శాఖ వారు జ్యోతి ప్రజ్వలన చేపట్టారు. ముత్తూట్ ఫౌండర్లు నినన్ మాత్తె ముత్తూట్, ఎం.జార్జ్ ముత్తూట్, ఎంజి జార్జ్ ముత్తూట్ చిత్రపటాలకు గోదావరిఖని మేనేజర్ ప్రతాప్ అనిల్ జ్యోతి వెలిగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముత్తూట్ గోల్డ్ లోన్ మా సంస్థలో వినియోగదారులకు తక్షణమే బంగారు ఆభరణాలపై రుణ సదుపాయం, వినియోగదారులపై తక్షణ స్పందన, సేవలు అందజేస్తున్నామని, ఈ అవకాశాన్ని ప్రతి వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గోదావరిఖని మార్కండేయ కాలనీ ముత్తూట్ మనీ గోల్డ్ లోన్ సిబ్బంది శ్రీనివాస్,రాజేష్, భరత్, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

## తగ్గినట్లే తగ్గి మళ్లీ పెరిగాయి ..!

తగ్గినట్లే తగ్గిన బంగారం, వెండి ధరలు మళ్లీ పెరిగాయి. యూఎస్ ఫెడ్‌కు కొత్త ఛైర్మన్ నియామకం, సీఎంఈ మార్జిన్‌ను పెంచడం, గరిష్ఠాల వద్ద భారీ ప్రాఫిట్ బుకింగ్ కారణంగా ఈ రెండు లోహాల ధరలు భారీగా పతనమైన సంగతి తెలిసిందే. దీన్ని అవకాశంగా తీసుకుని మదుపర్లు దీర్ఘకాలిక వ్యూహంతో కొనుగోళ్లకు దిగడంతో వీటికి మళ్లీ డిమాండ్ ఏర్పడింది. దీంతో అంతర్జాతీయ స్పాట్ మార్కెట్‌లో బంగారం ఔన్సు 4,887 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. వెండి 85.98 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. దీంతో దేశీయంగానూ ఈ రెండు లోహాల ధరలు పెరిగాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో మంగళవారం మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి 10 గ్రాముల మేలిమి పసిడి ధర రూ.1.56 లక్షల వద్ద కొనసాగుతుండగా.. కిలో వెండి ధర రూ.2.74 లక్షలు పలుకుతోంది. సోమవారం ధరలతో పోలిస్తే బంగారం దాదాపు రూ.6 వేలు పెరగ్గా.. వెండి రూ.20 వేలకు పైగా పెరిగింది. కమొడిటీల ట్రేడింగ్ జరిగే ఎంసీఎక్స్‌లోనూ 10 గ్రాముల బంగారం ఏప్రిల్ కాంట్రాక్టు ధర రూ.1.51 లక్షల వద్ద ట్రేడవుతుండగా.. కిలో వెండి రూ.2.60 లక్షల వద్ద కొనసాగుతోంది.

## జియో బ్లాక్‌రాక్ సంపద నిర్వహణ సేవలు

దేశీయ సంపద నిర్వహణ పరిశ్రమలో 20 కోట్ల మందికి సేవలు అందించే అవకాశం ఉందనే అంచనాతో, జియో బ్లాక్‌రాక్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్స్ 'ప్రత్యేకించిన సూచనలు అందించడానికి' ఒక టెక్ ప్లాట్‌ఫామ్‌ను మంగళవారం ప్రారంభించింది. ఈ సేవల కోసం వినియోగదారులు ఏడాదికి రూ.350 ప్రారంభ ధర చెల్లించాల్సి ఉంటుంది. బ్లాక్‌రాక్ అలాడిన్ టెక్నాలజీతో నడిచే ఈ ప్లాట్‌ఫామ్, మ్యూచువల్ ఫండ్ ఎంపికలపై సలహాలు అందిస్తుంది. అంతర్జాతీయంగా 14 లక్షల కోట్ల డాలర్లకు పైగా ఆస్తులను నిర్వహిస్తూ, మన దేశంలో జియోతో కలిసి బ్లాక్‌రాక్.. పెట్టుబడి సలహా వేదికను తీసుకొచ్చింది. ఇందులో నమోదైన వినియోగదారుల రిస్క్ ప్రొఫైల్, పెట్టుబడి లక్ష్యాలను తెలుసుకుని, వారికి సలహాలను అందించడానికి ఈ ప్లాట్‌ఫామ్ ప్రయత్నిస్తుందని కంపెనీ తెలిపింది. రోజువారీ పర్యవేక్షణ ఉంటుందని పేర్కొంది. రూ.లక్ష విలువైన పర్యవేక్షణ ఆస్తులకు ఏడాదికి రూ.350 చెల్లించాలి. తదుపరి ఆస్తుల విలువలో 0.35% చొప్పున రుసుము చెల్లించాల్సి ఉంటుంది. ప్రారంభంలో తొలి 3 నెలలు ప్లాట్‌ఫామ్‌ను ఉచితంగా వినియోగించుకోవచ్చని కంపెనీ ఎండీ, సీఈఓ మార్క్ పిల్గ్రెమ్ వెల్లడించారు.


# గ్రూప్-1 ట్రైనీల బృందం గిరిజన గురుకుల పాఠశాలను సందర్శన

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** గ్రూప్-1 ట్రైనీ ఆఫీసర్ల 10 మంది బృందం ఫిబ్రవరి 2 నుంచి 4 వరకు మూడు రోజుల పాటు నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని స్థానిక గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలను సందర్శించారు. మొదటి రోజు ఉదయం 7 గంటలకు ప్రిన్సిపాల్ పి.స్వరూప సాదరంగా స్వాగతం పలికారు. బృందం పాఠశాల ప్రాంగణంలో లోతుగా పరిశీలించి, అన్ని తరగతి గదులను సందర్శించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులతో సంభాషించి, అంతర్దృష్టితో కూడిన సెషన్‌లు నిర్వహించారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేసి, ఉన్నత కెరీర్లకు ప్రేరేపించారు. సాయంత్రం ప్రిన్సిపాల్, సిబ్బంది అధికారులకు సన్మానం చేశారు. విద్యార్థులు స్ఫూర్తిదాయక ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ప్రోత్సాహంగా అధికారులు అన్ని తరగతులకు బహుమతులు పంపిణీ చేశారు.బృందం రెండు



రాత్రులు పాఠశాలలోనే బస చేసి, ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులు, సిబ్బందిని అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.స్వరూప, సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ టి.ప్రీతి, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ పి.విజయ, పి.డి.నిర్మల, పీటీ పి.అనిత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సహకారంతో ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులు అందజేత



### తర్నికల్ సర్పంచ్ చెన్ రెడ్డి వరలక్ష్మీ పవన్ కుమార్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామానికి చెందిన బన్నె వెంకటయ్య, రాచమల్ల అల్లాజీలు గత కొన్ని నెలల క్రితం అనారోగ్యంతో హాస్పిటల్లో చికిత్స పొందారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో సీఎంఆర్ఎఫ్ మంజూరు కావడం జరిగింది, తర్నికల్ గ్రామ సర్పంచ్ చెన్ రెడ్డి వరలక్ష్మీ పవన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బన్నె వెంకటయ్య కు 49 వేలు, రాచమల్ల అల్లాజీ 29 వేల చెక్కులను అందజేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి అండగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలిచారని పేర్కొంటూ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని పేద ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందన్నారు. సీఎంఆర్ఎఫ్ పథకం చాలా ఉపయోగకరమైన పథకమని, ఈ పథకం ద్వారా పేద ప్రజలకు ఎంతో లబ్ధి చేకూరుతుందన్నారు. అర్హులైన వారందరు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు,

# ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

### బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**వెల్దండ మండలం అజాలాపురం కాలే పెద్ద జంగయ్యా అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయం బీఆర్ఎస్ పార్టీ నాయకులు ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు & మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతురాలి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ 3000 రూపాయలు అట్లాగే మాజీ సర్పంచ్ వెంకటయ్య 2000 రూపాయలు 5000 రూపాయలు నరేష్ కు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ



నాయకులు మాజీ సర్పంచ్ కాలే లక్ష్మమ్మ వెంకటయ్య, కాలే తిరుపతయ్య,తిరుపతి, మల్లయ్య, శ్రీశైలం, జంగయ్య, విజేందర్, సురేష్ శంకర్, రామస్వామి, జంగయ్య, రాములు, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి మున్సిపాలిటీ ఎన్నికల ఇన్చార్జిగా జూపల్లి భాస్కర రావు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం మేరకు వెల్దండ సింగల్ విండో మాజీ చైర్మన్ బీ ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జూపల్లి భాస్కర రావును కల్వకుర్తి మున్సిపాల్టీ ఎన్నికల ఇన్చార్జిగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా కల్వకుర్తి మున్సిపాలిటీ ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యులు సంతోషం హర్షం వ్యక్తం చేశారు కల్వకుర్తి మున్సిపాలిటీలో గులాబీ జెండా ఎగరడమే లక్ష్యంగా అలాగే ఎన్నికల్లో విజయం సాధించినందుకు అవసరమైన వ్యూహాలు, ప్రజల్లోకి వెళ్లే విధానం, బూత్ స్థాయి సమన్వయంపై కీలక సలహాలు, సూచనలు అందించాలని కల్వకుర్తి మున్సిపాలిటీ సమన్వయ కమిటీ సభ్యులు గెలుపు దిశను చూపాలని కోరుతున్నారు.

## నేడు గ్రామంలో నిర్వహించే రైతు సదస్సు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

గ్రామ సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలంలోని పడకల్ గ్రామంలో నేడు ఉదయం 10:30 గంటలకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే రైతు సదస్సులో రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి అన్నారు.ఈ సమావేశానికి జిల్లా వ్యవసాయ అధికారి ఉష కె వి కె కీటకాల శాస్త్రవేత్త హిమబిందు, వ్యవసాయ సంచాలకులు శోభారాణి, వ్యవసాయ అధికారిని రేణుకా చక్రవర్తిని తదితరులు రావడం జరుగుతుంది కావున రైతులు శాస్త్రవేత్తలు ఇచ్చే సలహాలు సూచనలు తీసుకోవాలి అని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## మహిళా సమాఖ్య భవనానికి భూమి పూజ

ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సభ్యులు జిల్లెల్ల రాములు సర్పంచ్ రాజేశ్వరి రవి గౌడ్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో 10లక్షల నిధులతో మంజూరు అయిన నూతన మహిళా సమాఖ్య భవనానికి జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లెల్ల రాములు ఆధ్వర్యంలో సర్పంచ్ కొమ్మగోని రాజేశ్వరి రవిగౌడ్ భూమి పూజ చేశారు. ఈరోజు కార్యక్రమంలో, ఎంపీడీఓ వెంకట్ రాములు, ఎ ఈ షబ్బీర్, ఉప సర్పంచ్ ఎముక రవి వార్డు సభ్యులు తదితర నాయకులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కె టి ఆర్ నీ కలిసిన ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లొ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కె టిఆర్ ని మర్యాద పూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారి ట్రబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్,

# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి మరింత ఉత్సాహంగా పనిచేస్తాం

**రాష్ట్రంలో పెద్దపల్లి మున్సిపాలిటీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలి..**
**పట్టణంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ముందుకు వెళ్తున్నాం..**
**ప్రభుత్వంలో ఉన్న పార్టీకి మున్సిపల్ లో గెలిస్తే పట్టణం మరింత అభివృద్ధి జరుగుతుంది..**
**మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు.**

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గోల్డెన్ తులిప్ బ్యాంకెట్ హాల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పాల్గొని మాట్లాడారు.

**ఈ సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ...**

బి.ఆర్.ఎస్ హయంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ విచ్చిన్నం చేసిన కాంగ్రెస్ పార్టీ దాన్ని గాడిలో పెట్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకెళ్తున్నాం. బి.ఆర్.ఎస్ 10 ఏళ్ల పరిపాలనలో పట్టణాలను, పల్లెలను గాలికొదిలేసారు. అని అన్నారు. ఏం మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతారు అని ఎన్నికలు వస్తె అడ్డగోలుగా మాటలు చెప్పే పార్టీ బి.ఆర్.ఎస్ పార్టీ బీజేపీ కేంద్రంలో అధికారంలో ఉండి పెద్దపల్లి జిల్లాకు నిధులు కేటాయించలేదని పెద్దపల్లి జిల్లాలో మున్సిపల్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తాం అని అన్నారు. గత బి.ఆర్.ఎస్ పార్టీ డబుల్ బెడ్ రూమ్ లను అరకొరగా కట్టి లబ్ధిదారులకు అందించలేదు.



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత డబుల్ బెడ్ రూం లకు మౌలిక సదుపాయాలు కల్పించి లబ్ధిదారులకు అందించిన ఘనత మీ ఎమ్మెల్యే విజయరమణ రావు దే అని అన్నారు. అలాగే ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతున్నామని అన్నారు..ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యోగుల జెసిలో చీలిక

**జేఏసిలో ముఖ్య సంఘాలైన టిజిఓ, టిఎన్జీఓల మధ్య వి భేదాలు ముదరడంతో ఈ జేఏసిలో చీలిక**

**జేఏసి మనుగడ ప్రశ్నార్థకం.. ఉద్యోగ సంఘాల నాయకులు ఆందోళన**

**హైదరాబాద్ :** తెలంగాణ ఉద్యోగుల జేఏసిలో (టిజిఈజేఏసీ) చీలిక రావడంతో ఉ ద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ జేఏసి లో ముఖ్య సంఘాలైన టిజిఓ, టిఎన్జీఓల మధ్య వి భేదాలు ముదరడంతో ఈ జేఏసిలో చీలిక తప్పదని ఉద్యోగసంఘాల నాయకులు పేర్కొంటున్నారు. ఇ ప్పటికే ఈ రెండు సంఘాల మధ్య ఆధిపత్య పోరు మొదలయ్యింది. ఈ నేపథ్యంలోనే ఈ జేఏసీలోని మిగతా సంఘాలు నాయకులు కూడా వీరిద్దరిని క లపడానికి ప్రయత్నించడం లేదని దీంతో వీరి మ ధ్య మనస్పర్థలు ఎక్కువయ్యాయని సమాచారం. ప్రస్తుతం ఈ రెండు సంఘాల మధ్య మనస్పర్థల నేపథ్యంలో ఈ జేఏసి మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని ఉద్యోగ సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు నెలలుగా టిజిఓ, టిఎన్జీఓల ఆధిపత్య పోరు అధికం కావడంతో ఈ మధ్య జేఏసి వాట్సాప్ గ్రూపు నుంచి టిఎన్జీఓ సంఘం నాయకులు ఎగ్జిట్ అయ్యారు. అప్పటి నుంచి ఈ రెండు సంఘాల నాయకులు అంటీముట్టనట్టుగా వ్యవహారించడంతో పాటు కనీసం జేఏసి సమావేశాన్ని సైతం నిర్వహించ లేదు. అయితే, ఈ విషయమై ఇరు సంఘాల నాయకులు ఉద్యోగులకు వేర్వేరు కారణాలు చెబుతుండడంతో అసలు తప్పు ఎవరిది, ఎందుకు వీరి మధ్య ఆధిపత్య పోరు మొదలయ్యిందన్న విషయాల గురించి ఉద్యోగులు ఆరా తీస్తున్నారు.

206 సంఘాలతో జేఏసి స్టీరింగ్ కమిటీ

అయితే టిజిఓ, టిఎన్జీఓ సంఘాల నాయకులు (టిజిఈజేఏసీ) పేరుతో ఉద్యోగుల జేఏసిని ఏర్పాటు చేయడం కొన్ని రాజకీయ పార్టీలకు ఇష్టం లేక వీరి మధ్య రాజకీయ నాయకులే చిచ్చు పెట్టారని పలువురు ఉద్యోగ సంఘాల నాయకులు ఆరోపిస్తున్నా రు. 206 సంఘాలతో తెలంగాణ ఉద్యోగుల జేఏసి స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేయగా ఈ జేఏసి చైర్మన్‌గా మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్‌గా ఏలూరి శ్రీనివాసరావులను ఉద్యోగ సంఘాల నాయకులు ఎన్నుకున్నారు. ఈ జేఏసి స్టీరింగ్ కమిటీలో 27 ఉద్యోగ సంఘాల నాయకులకు సైతం చోటు కల్పించారు. అయితే, ఈ జేఏసిలో ప్రభుత్వ గుర్తింపుపొందిన 9 ఉద్యోగ సంఘాలైన టిఎన్జీఓ, టిజిఓ, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం, టిఆర్‌టి యూ, యూటిఎఫ్, ఎస్‌టియూ, టిఆర్‌టిఎఫ్ సం ఘాలతో పాటు టీచర్లు, లెక్చరర్లు, ఉపాధ్యాయ సంఘాలైన ఈఎస్‌పిసి, టిటిజేసి, జాక్టో, టిఏజేఏసి తదితర సంఘాలు ఇందులో భాగస్వామయ్యా యి. వీటితో పాటు పెన్షనర్‌ల సంఘాలు సైతం ఈ జేఏసికే మద్ధతు ప్రకటించాయి. దీంతో ఈ జేఏసికి సుమారుగా 206 ఉద్యోగ సంఘాలు మద్ధతు ప్రకటించడంతో మొత్తంగా 3 లక్షల ఉద్యోగులతో పాటు 3,50,000 లక్షల పెన్షనర్‌ల మద్ధతు ల భించింది. అయితే, ఈ జేఏసిలో మొదటి నుంచి ఒ క నాయకుడంటే మరో నాయకుడికి గిట్టడం లేదు. జేఏసిలో ఎలాంటి నిర్ణయం తీసుకున్నా వెంటనే దానిని లీక్ చేస్తున్నారని ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం విశేషం. గతంలో ప్రత్యేక తెలంగాణ ఉద్యమం కోసం ప్రభుత్వ ఉద్యోగులు తమ సం ఘాలతో జేఏసిని ఏర్పాటు చేసుకొని అప్పటి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకోవడంలో సఫలీకృత మయ్యాయి. 2014 నుంచి 2023 నవంబర్ వరకు సుమారు 10 ఏళ్ల పాటు తమ పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని అధికారంలో ఉన్న అప్పటి ప్రభుత్వానికి టిఎన్జీఓ, టిజిఓ, రెవెన్యూ, టీచర్ల సంఘాలు పలుమార్లు వినతిపత్రాలను ఇచ్చి కొంతమేర తమ సమస్యలను పరిష్కరించుకున్నాయి. అయితే, ప్రస్తుతం రాష్ట్రం లో డిసెంబర్ 2023న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం సిఎంగా రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన తరువాత ఉద్యోగ సంఘాల నాయకులు మారిపోవడంతో కొత్తగా 206 ఉద్యోగ సంఘాలతో ఈ జేఏసిని ఏర్పాటు చేసుకొని సమస్యల సాధన కోసం పోరాడుతున్నాయి.

# మంత్రులకు రేవంత్ టార్గెట్

**హైదరాబాద్ :** తెలంగాణలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తన వ్యూహాలకు పదును పెట్టింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా రంగంలోకి దిగారు. పార్టీ శ్రేణులను, మంత్రులకు కీలక సూచనలు చేశారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో మంత్రులతో భేటీ అయిన ముఖ్యమంత్రి ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై సుదీర్ఘంగా చర్చించి, పలు కీలక సూచనలు చేశారు. ఏ ఒక్క స్థానాన్ని కూడా వదులుకోకుండా క్లీన్ స్వీప్ చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఈ ఎన్నికల్లో మంత్రుల పాత్ర అత్యంత కీలకమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మంత్రులందరూ తమకు కేటాయించిన జిల్లాలకు తక్షణమే వెళ్లాలని, అక్కడ మున్సిపాలిటీల వారిగా క్షేత్రస్థాయి పరిస్థితిని సమీక్షించాలని ఆదేశించారు. ముఖ్యంగా వెనుకబడిన మున్సిపాలిటీలను ప్రత్యేకంగా గుర్తించి, అక్కడ పార్టీ పరిస్థితిని మెరుగుపరిచేం దుకు తీసుకోవాల్సిన చర్యలపై విశ్లేషణ చేయాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యే వరకు మంత్రులు జిల్లాల్లోనే ఉంటూ, అక్కడ జరుగుతున్న పరిణామాలను, పార్టీ పురోగతిని వివరిస్తూ తనకు రోజువారీ నివేదిక అందజే యాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. దీని వల్ల ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించే అవకాశం ఉంటుందని ఆయన భావిస్తున్నారు. ఎన్నికల సమయంలో సహజంగానే టికెట్ల కోసం పోటీ ఎక్కువగా ఉంటుందని, ఈ క్రమంలో టికెట్ దక్కని నేతలను బుజ్జగించాలని సూచించారు. ఈ పని కూడా మంత్రులు సమన్వయం చేసుకోవాలని చెప్పారు. పార్టీ కోసం పని చేసే పాత నేతలకు , ఇటీవల పార్టీలో చేరిన కొత్త నేతలకు మధ్య ఎటువంటి



విభేదాలు రాకుండా సమన్వయం చేసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ఒక్క ఓటు చీలిపోకుండా జాగ్రత్త పడాలని అని మంత్రులకు ఉద్బోధించారు. అందరూ సమిష్టిగా పని చేస్తేనే విజయం సాధ్యమని, ఏకాభిప్రాయంతో ముందుకు సాగాలని చెప్పారు. మున్సిపల్ ఎన్నికల గెలుపు ఓటములకు పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌ఛార్జులే పూర్తి బాధ్యత వహించాలని సీఎం రేవంత్ రెడ్డి తేల్చారు. ప్రతి స్థానాన్ని కైవసం చేసుకోవడమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని, క్షేత్రస్థాయిలో అభ్యర్థుల గెలుపు కోసం శ్రమించాలని ఆదేశించారు. మంత్రులకు దిశానిర్దేశం చేయడమే కాకుండా స్వయంగా ప్రజల్లోకి వెళ్లేందుకు సీఎం రేవంత్ రెడ్డి సిద్ధమయ్యారు. పలు అభివృద్ధి కార్యక్రమాలతోపాటు భారీ బహిరంగ సభల్లో పాల్గొంటారు. డిసెంబర్-5 కరీంనగర్ జిల్లా చొప్పదండిలో పర్యటన, బహిరంగ సభ ఉంటుంది. డిసెంబర్-6న నిజామాబాద్ జిల్లాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. డిసెంబర్-7 రంగారెడ్డి జిల్లాలోని పరిగి నియోజకవర్గంలో పర్యటిస్తారు. డిసెంబర్-8న వరంగల్ జిల్లా భూపాలపల్లిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. డిసెంబర్-9మెదక్ జిల్లా పర్యటనతో ప్రచారం ముగుస్తుంది. ఈ పర్యటనల ద్వారా ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతోపాటు పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపాలని రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. ఉమ్మడి జిల్లాల వారీగా పర్యటనలు నిర్వహించడం ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ ప్రాంతాలను కవర్ చేసేలా ఈ షెడ్యూల్ రూపొందించారు.

## క్యాన్సర్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా వైద్యాధికారి డాక్టర్ జి సుజాత**




**జగిత్యాల :** క్యాన్సర్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలనిజిల్లా వైద్యాధికారి డాక్టర్ జి సుజాత అన్నారు.బుధవారంప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల గవర్నమెంట్ మెడికల్ కళాశాలలో క్యాన్సర్ మహమ్మారిపై అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ రోజుల్లో క్యాన్సర్ భూతానికి ఎంతో మంది బలవుతున్నారని ప్రజలందరూ క్యాన్సర్ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని, ముందస్తు పరీక్షలతో క్యాన్సర్ ను నిర్ధారించుకోవచ్చని,. ప్రారంభ దశలో క్యాన్సర్ ను గుర్తించడం ద్వారా చికిత్స మెరుగుపడే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. పోషకాహారం తీసుకుంటూ జీవనశైలి విధానంలో మార్పులు చేసుకుంటూ ఆరోగ్యపు అలవాట్లను పెంపొందించుకుంటూ ఉంటే క్యాన్సర్ రాకుండా నివారించుకోవచ్చని సూచించారు ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సునీల్ కుమార్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణమూర్తి, ఆర్ఎంఓ లు,డిప్యూటీ డిఎంహెచ్ ఓ డాక్టర్ ఎన్ శ్రీనివాస్, గైనకాలజిస్ట్ హెడ్ అఫ్ ది డిపార్ట్మెంట్ డాక్టర్ అరుణ,మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ రాజేందర్, డాక్టర్ నరేంద్ర, వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## విద్యార్థుల ఉత్తమ ఫలితాల సాధనకై స్టడీ మెటీరియల్

**డీఎన్ఆర్ ఎడ్యూకేషనల్ ట్రస్ట్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి**

**జగిత్యాల :** ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్నా విద్యార్థిని, విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడానికి మాట్రస్ట్ అందేజేస్తున్న స్టడీ మెటీరియల్ ఎంతగానో ఉపయోగపడుతుందని డీఎన్ఆర్ ఏడ్యూకేషనల్ ట్రస్ట్ చైర్మన్ ప్రతాపరెడ్డి అన్నారు.జగిత్యాల పట్టణంలోని పిఎంశ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (బాలికలు) లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థినుల విద్యాభివృద్ధి, ఉత్తీర్ణత సాధన లక్ష్యంగా డీఎన్ఆర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్, హైదరాబాద్ ఆధ్వర్యంలో "డీఎన్ఆర్ ? విజయపథం ఎస్సీస్సి స్టడీ మెటీరియల్"ను బుధవారం విద్యార్థినిలకు ఉచితంగా పంపిణీ చేశారు.ఈ విలువైన విద్యా సామగ్రిని అందజేసిన డీఎన్ఆర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి కి పాఠశాల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలనే దృఢ సంకల్పంతో ట్రస్ట్ చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయమని ఉపాధ్యాయులు అన్నారు.ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో సహకరించినసీనియర్ ఉపాధ్యాయులు జయశ్రీ ,రజిత,అబ్దుల్ రజాక్,దేవయ్య,ఉమా రాణి ,కమలాకర్ రెడ్డి,రాజేందర్,ఎల్ కుమార్, సత్యనారాయణ,పిడి రాధిక,మొహమ్మద్ అబ్దుల్ రజ్జాక్, పల్లె శ్రీనివాస రెడ్డి పాఠశాలలోని ఉపాధ్యాయ బృందం కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రతాపరెడ్డి మాట్లాడుతూఈ స్టడీ మెటీరియల్ ద్వారా విద్యార్థినులు విషయ పరిజ్ఞానం పెంపొందించుకొని, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధిస్తారని ఆశిస్తున్నామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా డీఎన్ఆర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్, హైదరాబాద్ వారూ భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ఆకాంక్షినీచారు.

## మున్సిపల్ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి

**రెండవ రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి**

**జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**

**జగిత్యాల :** మున్సిపల్ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ ఆదేశించారు.రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ సిబ్బంది రెండవ రాండమైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు.ఇందులో జిల్లా కలెక్టర్ మరియు ఎన్నికల అధికారి బి. సత్యప్రసాద్ బుధవారం జనరల్ అబ్జర్వర్ ఖర్టాడే కాళీచరణ్ సుదామా రావు సమక్షంలో రెండవ రాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు.ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా సాగాలనే ఉద్దేశంతో ఈ రాండమైజేషన్ చేపట్టినట్లుగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలను ఎలాంటి లోపాలు లేకుండా సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్, జిల్లా నోడల్ అధికారి కె. రాము, కలెక్టరేట్ ఏవో హకిమ్, ఈడిఎం మమత మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాలకు సమాన అవకాశాలు అందాలి

**జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**సోషల్ జస్టిస్ డే వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**జగిత్యాల :** సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం అన్నిరకాల చర్యలు తీసుకుంటుందనిజిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సోషల్ జస్టిస్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూతెలంగాణ ప్రభుత్వం సమాజం లోని అన్ని వర్గాలకు న్యాయం జరిగేల పలు అభివృద్ధి,సంక్షేమ పథకాలు అమలు చేయడం తోపాటు ఫిబ్రవరి 4, నాడు సామాజిక న్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు.సోషల్ జస్టిస్ దే సందర్భంగా ప్రభుత్వం వివిధ సామాజిక వర్గాల అభివృద్ధికి అనేక రకాల సంక్షేమ పథకాలను అమలుపరుస్తుందని తెలిపారు.మహనీయులు, పెద్దలు సూచించిన విధంగా సమసమాజ స్థాపనకు అందరు కలిసి కట్టుగా కృషి చేయాలని తెలిపారు. సమాజంలో ప్రతిఒక్కరు రాజ్యాంగ పరంగా మరియు చట్ట పరంగా లభించే హక్కులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సామజిక న్యాయం ద్వారా సమానత్వం, సమాన అవకాశాలు, గౌరవ ప్రదమైన జీవనం సాధ్యమౌతాయని తెలిపారు.అనంతరం సోషల్ జస్టిస్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్ అందరిచేత ప్రతిజ్ఞ చేయించారు.తదనంతరం వివిధ పోటిల్లో పాల్గొని ప్రతిభ చూపిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమం లో విద్యార్థుల ప్రదర్శన, కళాజాత బృందం ప్రదర్శన అందరిని అలరించాయి.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, కలెక్టరేట్ సిబ్బంది పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్ లత, బి.రాజ గౌడ్, బి.సి వెల్ఫేర్ అధికారి జి. సునీత, మైనార్టీ అభివృద్ధి అధికారి చిత్రు,జిల్లా ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి అధికారి కె. రాజ్ కుమార్, జిల్లా విద్యాధికారి కె.రాము, వివిధ స్థాయిల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో హకీమ్,కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సైకత శిల్ప ప్రతిష్టారాధనకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

**ఆహ్వాన పత్రికను అందించిన నిర్వాహకులు ఉమారాణి**

**జగిత్యాల :** కలియుగ వెంకటేశ్వర స్వామి 20 అడుగుల సైకత ఇసుక శిల్ప ప్రతిష్టారాధన కార్యక్రమానికి రావాల్సిందిగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్. ఎం. సంజయ్ కుమార్ ను నిర్వాహకులు ఉమారాణి ఆహ్వాన పత్రిక అందజేశారు.ఈనెల 5 నుండి మార్చి 5 వరకు జగిత్యాల జిల్లా కేంద్రంలో ని ఎగ్జిభిషన్ గ్రౌండ్ లో నెలకొల్పే సైకత ఇసుక శిల్ప ఆరాధన కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు వేముల ఉమారాణి తెలిపారు.కార్యక్రమ ప్రధాన ఆర్గనైజర్ వేముల ఉమారాణి బుధవారం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసి 3డి సైకత ఇసుక శిల్ప ప్రతిష్టారాధన కార్యక్రమానికి రావాలని ఆహ్వాన పత్రిక అందజేశారు.అలాగే ప్రముఖ వ్యాపారావేత్త, బీజేపీ నాయకులు కొండా లక్ష్మణ్ ఇంటికి వెళ్లిన ఉమారాణి, కొండ్ర రమాదేవి లు ఆహ్వానపత్రిక అందించి ప్రతిష్టారాధనకు రావాలని కోరారు.

## బిజినెస్

### తగ్గినట్లే తగ్గి మళ్లీ పెరిగాయి ..!



తగ్గినట్లే తగ్గిన బంగారం, వెండి ధరలు మళ్లీ పెరిగాయి. యూఎస్ ఫెడ్‌కు కొత్త ఛైర్మన్ నియామకం, సీఎంఈ మార్జిన్‌ను పెంచడం, గరిష్ఠాల వద్ద భారీ ప్రాఫిట్ బుకింగ్ కారణంగా ఈ రెండు లోహాల ధరలు భారీగా పతనమైన సంగతి తెలిసిందే. దీన్ని అవకాశంగా తీసుకుని మదుపర్లు దీర్ఘకాలిక వ్యూహంతో కొనుగోళ్లకు దిగడంతో వీటికి మళ్లీ డిమాండ్ ఏర్పడింది. దీంతో అంతర్జాతీయ స్పాట్ మార్కెట్‌లో బంగారం ఔన్సు 4,887 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. వెండి 85.98 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. దీంతో దేశీయంగానూ ఈ రెండు లోహాల ధరలు పెరిగాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో మంగళవారం మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి 10 గ్రాముల మేలిమి పసిడి ధర రూ.1.56 లక్షల వద్ద కొనసాగుతుండగా.. కిలో వెండి ధర రూ.2.74 లక్షలు పలుకుతోంది. సోమవారం ధరలతో పోలిస్తే బంగారం దాదాపు రూ.6 వేలు పెరగ్గా.. వెండి రూ.20 వేలకు పైగా పెరిగింది. కమొడిటీల ట్రేడింగ్ జరిగే ఎంసీఎక్స్‌లోనూ 10 గ్రాముల బంగారం ఏప్రిల్ కాంట్రాక్టు ధర రూ.1.51 లక్షల వద్ద ట్రేడవుతుండగా.. కిలో వెండి రూ.2.60 లక్షల వద్ద కొనసాగుతోంది.

### జియో బ్లాక్‌రాక్ సంపద నిర్వహణ సేవలు

దేశీయ సంపద నిర్వహణ పరిశ్రమలో 20 కోట్ల మందికి సేవలు అందించే అవకాశం ఉందనే అంచనాతో, జియో బ్లాక్‌రాక్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్స్ 'ప్రత్యేకించిన సూచనలు అందించడానికి' ఒక టెక్ ప్లాట్‌ఫామ్‌ను మంగళవారం ప్రారంభించింది. ఈ సేవల కోసం వినియోగదారులు ఏడాదికి రూ.350 ప్రారంభ ధర చెల్లించాల్సి ఉంటుంది. బ్లాక్‌రాక్ అలాడిన్ టెక్నాలజీతో నడిచే ఈ ప్లాట్‌ఫామ్, మ్యూచువల్ ఫండ్ ఎంపికలపై సలహాలు అందిస్తుంది. అంతర్జాతీయంగా 14 లక్షల కోట్ల డాలర్లకు పైగా ఆస్తులను నిర్వహిస్తూ, మన దేశంలో జియోతో కలిసి బ్లాక్‌రాక్.. పెట్టుబడి సలహా వేదికను తీసుకొచ్చింది. ఇందులో నమోదైన వినియోగదారుల రిస్క్ ప్రొఫైల్, పెట్టుబడి లక్ష్యాలను తెలుసుకుని, వారికి సలహాలను అందించడానికి ఈ ప్లాట్‌ఫామ్ ప్రయత్నిస్తుందని కంపెనీ తెలిపింది. రోజువారీ పర్యవేక్షణ ఉంటుందని పేర్కొంది. రూ.లక్ష విలువైన పర్యవేక్షణ ఆస్తులకు ఏడాదికి రూ.350 చెల్లించాలి. తదుపరి ఆస్తుల విలువలో 0.35% చొప్పున రుసుము చెల్లించాల్సి ఉంటుంది. ప్రారంభంలో తొలి 3 నెలలు ప్లాట్‌ఫామ్‌ను ఉచితంగా వినియోగించుకోవచ్చని కంపెనీ ఎండీ, సీఈఓ మార్క్ పిల్గ్రెమ్ వెల్లడించారు.

# గూగుల్ కీలక నిర్ణయం.. బెంగళూరులో భారీ క్యాంపస్



అమెరికా వర్క్ వీసాల హెచ్1బి నిబంధనలను మరింత కఠినతరం చేసిన విషయం తెలిసిందే. కొత్తగా హెచ్1బి వీసా తీసుకోవాలనుకునే ఉద్యోగులు, కంపెనీలు అక్షరాలా లక్ష డాలర్లు చెల్లించాల్సిందే. దీంతో విదేశీ ఉద్యోగులను నియమించుకోవడం అక్కడి కంపెనీలకు కత్తిమీద సాములా మారింది. ఈ నేపథ్యంలో టెక్ దిగ్గజమైన తన భవిష్యత్ వర్క్ ఫోర్స్ ను ఎక్కడ విస్తరించాలన్నదానిపై కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. వీసాల కోసం ఎదురుచూడకుండా.. భారత్ పై మరింత పెట్టుబడి పెట్టేందుకు గూగుల్ సిద్ధమవుతోంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే సుమారు 20 వేల మందికి పైగా ఉద్యోగులకు ఆ కంపెనీలో పనిచేసే అవకాశం లభిస్తుందని బ్లూమ్ బర్గ్ నివేదిక వెల్లడించింది. వైట్ ఫీల్డ్ లోని అలెంబిక్ సిటీ ఈ ప్రాజెక్టుకు కేంద్రంగా నిలవనుంది. బెంగళూరులో ఉన్న ప్రధాన ఐటీ కారిడార్లలో ఇది కూడా ఒకటి. గూగుల్ మాతృసంస్థ అయిన అల్ఫాబెట్ ఇప్పటికే అక్కడ ఒక ఆఫీస్ ను లీజుకు తీసుకోగా.. మరో రెండు టవర్లకు ఆప్షన్లు పొందింది. సుమారు 24 లక్షల చదరపు అడుగుల్లో మూడు టవర్లు ఉన్నాయి. బ్లూమ్ బర్గ్ నివేదిక ప్రకారం.. 6.5 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న టవర్.. కొద్ది నెలల్లోనే సంస్థ ఉద్యోగులకు అందుబాటులోకి రానుంది. మిగతా రెండు టవర్ల నిర్మాణం ఏడాది కాలంలో పూర్తయ్యే అవకాశం ఉంది. వీటిలో అల్ఫాబెట్ అధికారికంగా ఒక టవర్ కు సంబంధించిన లీజు గురించి మాత్రమే వెల్లడించింది. ప్రస్తుతం దేశంలో సుమారు 14 వేల మంది గూగుల్ ఉద్యోగులు ఉండగా.. వైట్ ఫీల్డ్ క్యాంపస్ పూర్తిస్థాయిలో ప్రారంభమైతే.. గూగుల్ ఇండియా వర్క్ ఫోర్స్ మరింత రెట్టింపు కానుంది. దీనివల్ల గ్లోబల్ కార్యకలాపాల్లో భారత్ కు మరింత ప్రాధాన్యం పెరగుతుందని నిపుణులు చెప్తున్నారు. గత ఏడాది బెంగళూరులో గూగుల్ అతిపెద్ద క్యాంపస్‌ను ప్రారంభించింది. ఇందులో వినోద సదుపాయాలు, భారీ క్యాంటీన్లు ఉన్నాయి. అప్పటి నుంచి నియామకాలు వేగంగా జరుగుతున్నాయి. క్లౌడ్ కంప్యూటింగ్, ఏఐ లీడర్‌షిప్, మెషిన్ లెర్నింగ్, చిప్ డిజైన్, అడ్వాన్స్‌డ్ రీసెర్చ్ వంటి విభాగాల్లో వందలాది ఉద్యోగాల కోసం గూగుల్ ప్రకటనలు జారీ చేసింది. కొన్ని పోస్టులకు పీహెచ్‌డీ అర్హతలు కూడా నిర్దేశించింది. యూట్యూబ్ కూడా జనరేటివ్ ఏఐ టూల్స్ అభివృద్ధి కోసం భారత్‌లో తన ఇంజినీరింగ్ టీమ్‌ను విస్తరిస్తోంది.

## వెనెజువెలా చమురుతో భారత్‌కు 3 బిలియన్ డాలర్లు ఆదా



అమెరికాతో ట్రేడ్ డీల్‌పై అంగీకారానికి వచ్చిన భారత్.. వెనెజువెలా నుంచి చమురు కొనుగోళ్లకు సిద్ధమైంది. ఈ నిర్ణయంతో మన దేశానికి ఏటా దాదాపు 3 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.27వేల కోట్లు) ఆదా కానుందట. ఈ మేరకు ఎస్‌బీఐ రీసెర్చ్ రిపోర్ట్ వెల్లడించింది. భారత్ చమురు కొనుగోళ్లను రష్యా నుంచి వెనెజువెలాకు మళ్లిస్తే దిగుమతుల వ్యయం భారీగా తగ్గుతుందని ఈ నివేదిక పేర్కొంది. "వెనెజువెలా చమురు బ్యారెల్‌పై 10-12 డాలర్ల వరకు డిస్కౌంట్ లభిస్తే.. ఆ చమురును ఎంచుకోవడం భారత్‌కు లాభదాయకమే. రవాణా వ్యయం, ఇతర ఖర్చులన్నీ తీసేసినా ఏటా మన దేశానికి చమురు దిగుమతుల బిల్లు 3 బిలియన్ డాలర్ల మేర తగ్గుతుంది. ప్రస్తుతం చమురు ధరల డేటా ప్రకారం.. వెనెజువెలా ముడిచమురు బ్యారెల్ ధర దాదాపు 51 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది" అని ఎస్‌బీఐ రీసెర్చ్ తమ నివేదికలో తెలిపింది. భారత్ తమ ముడి చమురు కొనుగోళ్లను రష్యా నుంచి వెనెజువెలాకు మళ్లిస్తే.. ఖర్చు విషయంలో అనేక అంశాలను పరిగణించాల్సి ఉంటుంది. డిస్కౌంట్ ఎంత వస్తుంది.. రవాణా ఖర్చులు, సమయం, బీమా వంటి వాటిని పరిగణనలోకి తీసుకుని మన వ్యయాలను లెక్కలేసుకోవాలి. భౌగోళికపరంగా వెనెజువెలా మనకు చాలా దూరంలో ఉంటుంది. అక్కడి నుంచి చమురు రవాణాకు పట్టే సమయం.. పశ్చిమాసియా దేశాలతో పోలిస్తే ఐదు రెట్లు ఎక్కువ. ఇక, రష్యా నుంచి వచ్చే సమయం కంటే రెట్టింపు. దీంతో వెనెజువెలా చమురుకు రవాణా వ్యయం అదనపు భారం అవుతుందని విశ్లేషకులు చెబుతున్నారు. అయితే, రష్యా నుంచి డిస్కౌంట్ ధరకు చమురు సుదీర్ఘకాలం లభించే అవకాశం లేదనే వాదనలు కూడా ఉన్నాయి. ఉక్రెయిన్‌తో యుద్ధ పరిస్థితులు తగ్గుముఖం పడితే డిస్కౌంట్ ఆగిపోవచ్చని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ఈ పరిణామాల వేళ వెనెజువెలా చమురు కొనుగోళ్లకు భారత్ మొగ్గుచూపడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## స్పోర్ట్స్

# సౌతాఫ్రికాపై టీమిండియా గ్రాండ్ విక్టరీ



టీ20 ప్రపంచకప్-2026 సన్నాహకాల్లో భాగంగా నవీముంబై వేదికగా సౌతాఫ్రికాతో జరిగిన వార్మప్ మ్యాచ్‌లో టీమిండియా విక్టరీ సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 20 ఓవర్లలో ఆరు వికెట్లు నష్టపోయి 240 పరుగుల భారీ స్కోరు సాధించింది. అనంతరం ఛేదనలో సౌతాఫ్రికా ఏడు వికెట్లు కోల్పోయి 210 పరుగుల వద్దే నిలిచింది. సౌతాఫ్రికా బ్యాటర్లలో ఐడెన్ మార్క్రమ్ 38 పరుగులు, ర్యాన్ రెకెల్‌టెన్ 44 పరుగులు చేశారు భారత్ ఇన్నింగ్స్‌లో ఇషాన్ కిషన్ 20 బంతుల్లోనే రెండు ఫోర్లు, ఏడు సిక్సర్లు బాది 53 పరుగులు సాధించాడు. మరో ఓపెనర్ అభిషేక్ శర్మ (18 బంతుల్లో 24) స్థాయికి తగ్గట్లు రాణించలేకపోయాడు. వీరిద్దరు ధనాధన్ దంచికొట్టి రిటైర్డ్ అవుట్‌గా వెనుదిరిగారు ఇక మూడో స్థానంలో వచ్చిన తిలక్ వర్మ 19 బంతుల్లోనే మూడు ఫోర్లు, మూడు సిక్స్‌లు బాది 45 పరుగులు సాధించాడు. అయితే, ప్రొటీస్ పేసర్ మార్కో యాన్సెన్ బౌలింగ్‌లో బౌల్డ్ అయిన తిలక్ హాఫ్ సెంచరీ చేయకుండానే పెవిలియన్ చేరాడు. ఫలితంగా నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్లు నష్టపోయిన టీమిండియా 240 పరుగుల మేర భారీ స్కోరు సాధించింది. సౌతాఫ్రికా బౌలర్లలో మార్కో యాన్సెన్, కార్బిన్ బాష్, అన్రిచ్ నోర్జే, క్వెనా మఫాకా తలా ఒక వికెట్ పడగొట్టారు. కాగా భారత్- శ్రీలంక వేదికలుగా ఫిబ్రవరి 7 నుంచి టీ20 ప్రపంచకప్ మొదలుకానుంది. ఇందులో భాగంగా టీమిండియా తొలి రోజు పసికూన అమెరికాతో తలపడుతుంది. ఇదిలా ఉంటే.. టీ20 ప్రపంచకప్-2024 ఫైనల్లో సౌతాఫ్రికాను ఓడించి టీమిండియా జగజ్జేతగా అవతరించిన సంగతి తెలిసిందే.

## అరోన్ జార్జి సెంచరీ.. ఫైనల్‌కు దూసుకెళ్లిన భారత్.. ఆఫ్ఘన్‌పై ఘన విజయం



అండర్ 19 వరల్డ్ కప్‌లో భారత్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఆఫ్ఘనిస్తాన్‌పై బుధవారం జరిగిన సెమీ ఫైనల్ మ్యాచులో భారత్ ఘన విజయం నమోదు చేసింది. అరోన్ జార్జి సెంచరీతో చెలరేగగా.. వైభవ్ సూర్యవంశీ దూకుడైన అర్ధసెంచరీతో భారీ విజయ లక్ష్యాన్ని ఇండియా సునాయాసంగా ఛేధించింది. హరారే వేదికగా జరిగిన మ్యాచులో మొదట ఆఫ్ఘనిస్తాన్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. 50 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 310 పరుగులు చేసింది. ఆఫ్ఘన్ బ్యాటర్లలో ఇద్దరు సెంచరీలు సాధించారు. ఫైజల్ షినోజోదా 110 పరుగులు (93 బంతుల్లో 15 ఫోర్లు), ఉజైరుల్లా 101 పరుగులు, నాటౌట్ (86 బంతుల్లో 12 ఫోర్లు, 2 సిక్సర్లు)తో ఆకట్టుకున్నారు. తర్వాత ఉస్మాన్ సాదత్ 39 పరుగులు, ఖలీద్ అహ్మద్జాయ్ 31 పరుగులు సాధించారు. ఇండియన్ బౌలర్లలో కనిష్క్ చౌహాన్, దీపేశ్ చెరో రెండు వికెట్లు సాధించారు. అనంతరం 311 పరుగుల భారీ లక్ష్యంతో భారత్ బ్యాటింగ్ ఆరంభించింది. ఓపెనర్ అరోన్ జార్జ్ 115 పరుగులు (104 బంతుల్లో 15 ఫోర్లు, 2 సిక్సర్లు)తో చెలరేగిపోయాడు. తర్వాత వైభవ్ సూర్యవంశీ 62 పరుగులు (33 బంతుల్లో 9 ఫోర్లు, 4 సిక్సర్లు)తో విధ్వంసం సృష్టించాడు. ఆ తర్వాత కెప్టెన్ ఆయుష్ మాత్రే కూడా 62 పరుగులు (59 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్సర్లు)తో అదరగొట్టాడు. అలాగే విహాన్ మల్హోత్రా కూడా 38 పరుగులతో రాణించారు. భారత బ్యాటర్లు సమష్టిగా రాణించడంతో 41.1 ఓవర్లలోనే మూడు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేధించింది. ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఈ నెల 6, శుక్రవారం ఫైనల్ మ్యాచ్ జరగనుంది. ఇండియా, ఇంగ్లండ్ మధ్య ఈ తుదిపోరు ఉంటుంది.

### చరిత్ర సృష్టించిన భారత్.. ప్రపంచంలోనే తొలి జట్టుగా

భారత అండర్-19 క్రికెట్ జట్టు సరికొత్త చరిత్ర సృష్టించింది. ఐసీసీ అండర్ వరల్డ్‌కప్ టోర్నమెంట్లో అత్యధిక పరుగుల లక్ష్యాన్ని ఛేదించిన జట్టుగా నిలిచింది. ఏకంగా 310 పరుగులకు పైగా టార్గెట్‌ను పూర్తి.. ప్రపంచంలో ఈ ఘనత సాధించిన తొలి జట్టుగా రికార్డు సాధించింది. జింబాబ్వే వేదికగా జరుగుతున్న వరల్డ్‌కప్-2026 టోర్నీ రెండో సెమీ ఫైనల్లో భారత్.. అఫ్గనిస్తాన్‌తో తలపడింది. హరారేలో టాస్ గెలిచిన అఫ్గన్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో కేవలం నాలుగు వికెట్లు నష్టపోయి ఏకంగా 310 పరుగులు సాధించింది. ఫైజల్ షినోజాదా (110), ఉజైరుల్లా నియాజాయ్ (101 నాటౌట్) శతకాల వల్ల ఈ మేర భారీ స్కోరు సాధ్యమైంది.

కొండంత లక్ష్యం

కొండంత లక్ష్యం ముందున్నా దూకుడుగా ఇన్నింగ్స్ మొదలుపెట్టిన యువ భారత్ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగింది. ఓపెనర్లలో ఆరోన్ జార్జ్ శతక్కొట్టగా (104 బంతుల్లో 115; 15 ఫోర్లు, 2 సిక్స్‌లు).. వైభవ్ సూర్యవంశీ (33 బంతుల్లో 68) మెరుపు అర్ధ శతకం సాధించాడు. మూడో స్థానంలో బ్యాటింగ్ చేసిన కెప్టెన్ ఆయుశ్ మాత్రే కూడా హాఫ్ సెంచరీ (59 బంతుల్లో 62) సాధించాడు.

ఇదే అత్యధిక లక్ష్య ఛేదన



వీరికి తోడు విహాన్ మల్హోత్రా (47 బంతుల్లో 38), వేదాంత్ త్రివేది (6 బంతుల్లో 5) అజేయంగా నిలిచి భారత్ విజయాన్ని ఖరారు చేశారు. ఈ క్రమంలో కేవలం 41.1 ఓవర్లలోనే యువ భారత్ 311 పరుగుల లక్ష్యాన్ని ఛేదించి వరల్డ్‌కప్ ఫైనల్లో అడుగుపెట్టింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు ఆరోన్‌కు లభించింది. కాగా అండర్-19 వరల్డ్‌కప్ టోర్నీలో ఇదే అత్యధిక లక్ష్య ఛేదన. ఇంతకుముందు 2006లో న్యూజిలాండ్ ఐర్లాండ్ విధించిన 305 పరుగుల లక్ష్యాన్ని పూర్తి చేయగా.. 2022లో సౌతాఫ్రికా బంగ్లాదేశ్ ఇచ్చిన 294 పరుగుల టార్గెట్‌ను ఫినిష్ చేసింది. ఇదిలా ఉంటే.. ఇప్పటికి పదహారు ఎడిషన్లు పూర్తి కాగా.. భారత్ ఫైనల్ చేరడం ఇది పదోసారి కావడం విశేషం.

**ఇంగ్లండ్ వర్సెస్ భారత్**

మరో సెమీ ఫైనల్లో ఇంగ్లండ్ ఆస్ట్రేలియాను ఓడించి టైటిల్ పోరుకు అర్హత సాధించింది. బులవాయోలో మంగళవారం జరిగిన తొలి సెమీఫైనల్లో ఇంగ్లండ్ 27 పరుగుల తేడాతో ఆసీస్‌ను ఓడించి ఫైనల్లోకి దూసుకెళ్లింది. మొదట ఇంగ్లండ్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లకు 277 పరుగులు చేసింది. ఇంగ్లండ్ కెప్టెన్ థామస్ ర్యూ (107 బంతుల్లో 110; 14 ఫోర్లు, 1 సిక్స్) సెంచరీ సాధించాడు. అనంతరం 278 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఆస్ట్రేలియా అండర్19 జట్టు 47.3 ఓవర్లలో 250 పరుగులకు ఆలౌటై ఓడిపోయింది. కెప్టెన్ ఒలివర్ పీక్ (88 బంతుల్లో 100; 10 ఫోర్లు, 1 సిక్స్) సెంచరీతో రాణించినా ఫలితం లేకపోయింది. ఇక శుక్రవారం జరిగే వరల్డ్‌కప్ ఫైనల్లో భారత్- ఇంగ్లండ్ అమీతుమీ తేల్చుకుంటాయి.

# 'బుల్లెట్ సునీల్'గా రాజశేఖర్ రీ ఎంట్రీ
## 'బైకర్' గ్లింప్స్‌తో ఫ్యాన్స్‌లో జోష్




ఒకప్పుడు టాలీవుడ్‌లో యాక్షన్ హీరోగా, యాంగ్రీ స్టార్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న రాజశేఖర్ కొంతకాలం విరామం తర్వాత మళ్లీ ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నారు. ఈసారి హీరోగా కాకుండా పవర్‌ఫుల్ క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించడంతో సినీ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. శర్వానంద్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న 'బైకర్' సినిమాలో రాజశేఖర్ కీలక పాత్ర పోషిస్తున్నారు. బైక్ రేసింగ్ నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రం ఏప్రిల్ 3న విడుదలకు సిద్ధమవుతోంది. ఇప్పటికే విడుదలైన టీజర్ సినిమాపై మంచి అంచనాలు తీసుకురాగా, తాజాగా మేకర్స్ రాజశేఖర్ పాత్రకు సంబంధించిన 'బుల్లెట్ సునీల్' గ్లింప్స్ విడుదల చేశారు. ఈ గ్లింప్స్‌లో రాజశేఖర్‌ను ఓ మాజీ పవర్‌ఫుల్ బైక్ రేసర్‌గా చూపిస్తూ స్టైలిష్ లుక్, గంభీరమైన ప్రెజెన్స్‌తో ఆకట్టుకున్నారు. కొన్నేళ్ల తర్వాత ఆయనను ఇంత ఎనర్జిటిక్‌గా, మాస్ షేడ్ ఉన్న పాత్రలో చూడబోతున్నామనే సంకేతాలు ఈ వీడియో ఇచ్చింది. గ్లింప్స్ విడుదలైన వెంటనే సోషల్ మీడియాలో మంచి స్పందన లభిస్తోంది. రాజశేఖర్ స్క్రీన్ ప్రెజెన్స్, బాడీ లాంగ్వేజ్, డైలాగ్ డెలివరీ మళ్లీ పాత రోజుల్ని గుర్తు చేస్తున్నాయని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. "ఇది రాజశేఖర్‌కు గ్యారెంటీ కంబ్యాక్ మూవీ అవుతుంది" అంటూ ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా యాక్షన్ బ్యాక్‌డ్రాప్‌లో ఆయన కనిపించడమే సినిమాపై ఆసక్తిని మరింత పెంచింది. శర్వానంద్‌తో పాటు రాజశేఖర్ లాంటి సీనియర్ నటుడు కీలక పాత్రలో కనిపించడం సినిమాకు అదనపు బలం అవుతుందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. యూత్‌కు దగ్గరైన బైక్ రేసింగ్ కథతో పాటు అనుభవజ్ఞులైన నటుల ప్రెజెన్స్ ఉండటంతో 'బైకర్' మూవీపై అంచనాలు క్రమంగా పెరుగుతున్నాయి. సెకండ్ ఇన్నింగ్స్‌లో రాజశేఖర్ ఎలాంటి పాత్రలు ఎంచుకుంటారన్న ఆసక్తి ప్రేక్షకుల్లో ఎప్పటినుంచో ఉంది. 'బుల్లెట్ సునీల్' గ్లింప్స్‌తో ఆయన మళ్లీ పవర్‌ఫుల్ పాత్రలతో అలరించబోతున్నారని సంకేతాలు రావడంతో, ఈ సినిమా ఆయన కెరీర్‌లో మరో మలుపు తిప్పే అవకాశం ఉందని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# రియల్ స్టోరీ మారెమ్మ.. టీజర్ రిలీజ్



మాస్ మహారాజా రవితేజ సోదరుడి తనయుడు మాధవ్ భూపతిరాజు హీరోగా వస్తోన్న తాజా చిత్రం మారెమ్మ. ఈ సినిమాకు మంచాల నాగరాజు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీ యధార్థ సంఘటనల ఆధారంగా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించి టీజర్ రిలీజ్ చేశారు మేకర్స్. ఈ సినిమాలో దీపా బాలు హీరోయిన్‌గా కనిపించనున్నారు. తాజాగా విడుదలైన టీజర్ చూస్తుంటే గ్రామీణ నేపథ్యంలో సాగే రియల్ స్టోరీగా తెరకెక్కించినట్లు తెలుస్తోంది. ఊరికి శాపం చుట్టుకోవడంతో గ్రామ దేవత మారెమ్మకు పూజలు చేయడం టీజర్‌లో చూపించారు. ఈ చిత్రాన్ని మోక్ష ఆర్ట్స్ పతాకంపై మయూర్ రెడ్డి బండారు నిర్మించారు. ఈ సినిమాలో వినోద్ కుమార్, వీఎస్ రూపా లక్ష్మి, దయానంద్ రెడ్డి కీలక పాత్రల్లో నటించారు. ఈ మూవీకి ప్రశాంత్ ఆర్. విహారి సంగీతమందిస్తున్నారు.

# మెగా 158 అప్‌డేట్: చిరంజీవి సినిమాలో 'ధురంధర్' హీరోయిన్




మన శంకర వర ప్రసాద్ సినిమాతో మెగాస్టార్ చిరంజీవి బ్లాక్ బస్టర్ అందుకున్న విషయం తెలిసిందే. ఈ సినిమా అనంతరం సమ్మర్‌లో అతడి విశ్వంభర చిత్రం కూడా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ సినిమా తర్వాత బాబీతో మెగా 158 సినిమా చేయబోతున్నాడు చిరు. ఈ ప్రాజెక్ట్ గురించి ఒక ఆసక్తికరమైన వార్త ఫిలిం నగర్ వర్గాల్లో ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. ఈ చిత్రంలో చిరంజీవి కుమార్తెగా ఒక కీలక పాత్ర కోసం 'పొన్నియిన్ సెల్వన్' ఫేమ్, ధురంధర్ సినిమా సారా అర్జున్ పేరును దాదాపు ఖరారు చేసినట్లు సమాచారం. ఈ పాత్ర సినిమాలో అత్యంత కీలకం కానుందని తెలుస్తుంది. అయితే దీనిగురించి త్వరలోనే అధికారిక ప్రకటన రాబోతుంది. మరోవైపు చిరంజీవి కెరీర్‌లో ఇదొక ప్రత్యేకమైన మూవీగా నిలిచిపోతుందని మెగా అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతుండగా కన్నడ నిర్మాణ సంస్థ కేవిఎన్ ప్రొడక్షన్ బ్యానర్ ఈ సినిమాను నిర్మిస్తుంది.

# 'అమరన్' దర్శకుడితో ధనుష్.. కీలక పాత్రలో మమ్ముట్టి



తమిళ స్టార్ హీరో ధనుష్ తన 55వ సినిమాను (ఐ55) 'అమరన్' దర్శకుడు రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వంలో చేస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ క్రేజీ ప్రాజెక్ట్ నుంచి ఒక అదిరిపోయే అప్‌డేట్ వెలుబడింది. ఈ చిత్రంలో మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి ఒక కీలక పాత్ర పోషిస్తున్నట్లు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. దీనికి సంబంధించిన పోస్టర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ధనుష్ మరియు మమ్ముట్టి పూర్తిస్థాయిలో కలిసి నటిస్తున్న మొదటి సినిమా కావడంతో ఈ చిత్రంపై భారీ అంచనాలు ఉన్నాయి. మరోవైపు దాదాపు ఏడేళ్ల (2019లో వచ్చిన 'పేరంబు') తర్వాత మమ్ముట్టి తమిళ సినిమాలో నటిస్తుండటం విశేషం. ఈ సినిమాలో ధనుష్ సరసన సాయి పల్లవి మరియు శ్రీలీల హీరోయిన్లుగా నటిస్తున్నారు. 'అమరన్' సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్న రాజ్‌కుమార్ పెరియసామి ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తుండగా.. యువ సంగీత దర్శకుడు సాయి అభ్యంకర్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందిస్తున్నారు. ధనుష్ స్వయంగా తన వండర్‌బార్ ఫిలింస్ బ్యానర్‌పై ఆర్‌టేక్ స్టూడియోస్‌తో కలిసి ఈ భారీ యాక్షన్ డ్రామాను నిర్మిస్తున్నాడు.




# మెగా ఫ్యాన్స్‌కు షాక్.. పెద్ది మూవీ రిలీజ్ వాయిదా

రామ్ చరణ్ హీరోగా వస్తోన్న రూరల్ స్పోర్ట్స్ డ్రామా పెద్ది. ఈ సినిమా కోసం మెగా ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ డేట్ అనౌన్స్ చేశారు మేకర్స్. ఈ ఏడాది మార్చి 27న రిలీజ్ చేస్తామని మేకర్స్ ప్రకటించారు. కానీ తాజాగా అభిమానులకు బిగ్ షాకిచ్చింది మూవీ టీమ్. పెద్ది విడుదలను వాయిదా వేస్తున్నట్లు వెల్లడించింది. పెద్ది మూవీ కొత్త రిలీజ్ డేట్‌ను మేకర్స్ అనౌన్స్ చేశారు. దాదాపు నెల రోజుల పాటు ఈ సినిమాను వాయిదా వేశారు. ఈ ఏడాది ఏప్రిల్ 30న ప్రేక్షకుల ముందుకు తీసుకు రానున్నట్లు పోస్టర్‌ను పంచుకున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ఇన్‌స్టాలో పోస్ట్ చేశారు. దీంతో మార్చిలో పెద్ది చూడాలనుకున్న మెగా ఫ్యాన్స్ తీవ్ర నిరాశకు గురవుతున్నారు. ఈ సినిమాకు బుచ్చిబాబు సనా దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో బాలీవుడ్ భామ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు.

**దురంధర్-2 వల్లేనా?**

అయితే పెద్ది మూవీ వాయిదా వేయడంపై నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. రణ్‌వీర్ సింగ్ స్పై యాక్షన్ థ్రిల్లర్ సీక్వెల్ దురంధర్-2 మార్చి 19న థియేటర్లలో రిలీజ్ కానుంది. ఈ సారి దక్షిణాది భాషల్లోనూ ఈ సినిమాను విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే పెద్దిని వాయిదా వేసి ఉంటారని నెటిజన్స్ భావిస్తున్నారు. ఇప్పటికే అడివి శేష్ నటించిన డకాయిట్ సైతం వాయిదా పడిన సంగతి తెలిసిందే.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com